www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి<br>YADADRI BHUVANAGIRI | సంపుటి: 1<br>VOLUME : 1 | సంచిక: 303<br>ISSUE : 303 | సోమవారం, 30 మార్చి, 2026<br>MONDAY, MARCH 30, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి<br>EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8<br>PAGES : 8 | వెల: 5-00<br>RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ట్రంప్‌పై జన గర్జన

- అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు
- నో కింగ్స్ పేరిట నిరసన ప్రదర్శనలు
- 50 రాష్ట్రాల్లో 3,100 చోట్ల నిరసన
- యూరప్, లాటిన్ దేశాల్లో సైతం..

2 లో..

# దళితులంటే కెసిఆర్‌కు చిన్నచూపు



- తొలి సిఎంను చేస్తానని మాట తప్పారు • నాడు భట్టికి విపక్ష నేత హోదా కూడా దక్కకుండా చేశారు • ఇప్పుడు దళిత స్పీకర్, వివేక్‌లపైనా కుట్రలు చేస్తున్నారు • కెసిఆర్ మంత్రివర్గంలో నలుగురూ రావులే • మా ప్రభుత్వంలో స్పీకర్ నుంచి మంత్రి పదవుల్లో అధికులు దళితులు, గిరిజనులు • పొంగులేటిని కాదు.. సభకు రాని కెసిఆర్‌తో రాజీనామా చేయిద్దామా? • హరీశ్ తమ్ముడు, బావమరిది బాలానగర్ భూదందాపై హౌస్ కమిటీ వేద్దామా? • ఎథిక్స్ కమిటీని నియమించి కౌశిక్‌రెడ్డి తీరుపై నిర్ణయం తీసుకోవాలి: సీఎం రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు దళితులంటే చిన్నచూపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని ఆరోపించారు. దళిత స్పీకర్ పైన కూర్చుంటే.. దొరబిడ్డనైన తాను కింద కూర్చోవడం ఏమిటని, ఎదుట నిలబడి మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడగాలా? అని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. దళిత స్పీకర్ సభను సమర్థంగా నడపలేరని చెప్పేందుకు రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారని ధ్వజమెత్తారు. కేటీఆర్, హరీశ్ కలిసి అసెంబ్లీ సజావుగా నడవకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మిగతా 2లో..

## 'పాడి' ప్రవర్తనపై తీవ్ర దుమారం

- సీనియర్ ఎంఎల్‌ఏ కడియంని తుపాకీతో కాల్చేస్తానన్నట్లు హావభావాలు!
- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీవ్ర ఆగ్రహం • ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ • నిరసనల మధ్య బిల్లులకు ఆమోదం.. • అసెంబ్లీ సమావేశాలకు అడ్డుపడుతున్నారని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్
- కేటీఆర్‌కు వెన్నుపోటు తప్పదు: మందుల సామేలు

2 లో..



## గోదావరి పుష్కరాలపై ఇంజినీర్ల కమిటీ

- అనువైన ప్రదేశాల గుర్తింపు కోసం ఏర్పాటు • బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆలయాలు, పుష్కరఘాట్ల అభివృద్ధికి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులతో సిఎం సమీక్ష • 2027 జూన్‌నాటికి పూర్తి చేయాల్సిన పనులపై చర్చ • అందుకు రూపొందించిన ప్రణాళికలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ • వాటిపై అధికారులకు సిఎం పలు సూచనలు, సలహాలు • భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం • ఇంజనీర్లతో టెక్నికల్ కమిటీని నియమించి క్షేత్రస్థాయిలో పర్యటించి 20రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

2027 జూన్‌లో జరగబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. పుష్కరాల కోసం బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఆలయాలు, పుష్కరఘాట్ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులతో శాసనసభ సమావేశ హాలులో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. 2027 జూన్ గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. అందుకోసం రూపొందించిన ప్రణాళికలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాటిపై ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించడానికి ఇంజనీర్లతో టెక్నికల్ కమిటీని నియమించాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి వచ్చే 15 లేదా 20 రోజుల్లో నివేదికను సమర్పించాలని చెప్పారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను రూపొందించి మంత్రివర్గ ఉప సంఘానికి పంపించాలని, ఉప సంఘం ఆమోదించిన తర్వాత గోదావరి పుష్కరాల సమగ్ర ప్రణాళికపై మంత్రి మండలి తుదినిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పుష్కరాల కోసం శాశ్వత, మిగతా 2లో..


### తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు

## ఏకగ్రీవ ఆమోదం

- తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారికి భయం కల్పించేందుకే ఈ బిల్లు • ఫిర్యాదులపై చట్టపరిధిలో చర్యలకు యంత్రాంగం • వృద్ధుల గౌరవ జీవనానికి ఈ చట్టం రక్షణ కవచం: మంత్రి అడ్లూరి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

ఈ సమాజంలో ఏ కుటుంబంలోనూ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదన్న సంకల్పంతోనే ప్రభుత్వం తల్లిదండ్రుల రక్షణ కోసం చట్టం తీసుకొస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. శాసనసభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రవేశపెట్టిన "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ, మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు - 2026"పై ముఖ్యమంత్రి మాట్లాడారు. "వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు భద్రత కల్పించాలని అందుకు అనుగుణంగా చట్టం చేయాలని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి దీన్ని తీసుకొచ్చాం. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టం తెచ్చాం. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు రక్షణ కల్పించే దిశగా ఈ చట్టం ఒక కీలక ముందడుగు. మనిషి బంధాలు, అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించి, భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయే పరిస్థితులు వచ్చాయి.



తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకోవడం ఈ సమాజానికి మంచిది కాద"ని అన్నారు. "దేశంలో పిల్లల సామాజిక భద్రత, మహిళల భద్రత, హక్కులకు రాజ్యాంగ రక్షణతో పాటు, అనేక చట్టాలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (ఏ) ప్రకారం 6నుంచి 14ఏళ్ల మిగతా 2లో..

## నిధులన్నీ ముఖ్యమంత్రి, మంత్రులకేనా?



- ముగ్గురు మంత్రులున్న ఖమ్మంకు తీసుకెళ్తే మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏమిటి? • బిల్లుల కోసం సీఎంను, మంత్రులను అడుక్కోవాల్నా? • ప్రాంతాలు, నియోజకవర్గాలపై వివక్ష చూపకండి • అందరూ తెలంగాణ ప్రజలేనని గుర్తించండి: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

నిధులన్నీ ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాలకే తీసుకెళ్తున్నారని, మిగతా ఎమ్మెల్యేల పరిస్థితేమిటని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు, నియోజవర్గాలు, ప్రజలపై సీఎం, మంత్రులు వివక్ష చూపెడుతున్నారని అసహనం వ్యక్తంచేశారు. నిధులన్నీ, అభివృద్ధి కార్యక్రమాలన్నీ ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాకు, సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌కు తరలిస్తున్నారని, అలాంటప్పుడు మిగిలిన నియోజకవర్గాలు, ప్రజలు ఏం కావాలని ప్రశ్నించారు. బిల్లుల కోసం మంత్రులు, సీఎం వద్ద అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇదేం పద్ధతని నిలదీశారు. కొడంగల్ ప్రజలు గెలిపిస్తేనే తాను ముఖ్యమంత్రి అయ్యానని, కొడంగల్‌కు అన్ని రకాల పనులు మంజూరు చేసి అభివృద్ధి చేసుకుంటానని రేవంత్‌రెడ్డి పదే పదే చెప్తున్నారని, అలాంటప్పుడు ఒక శాసనసభ్యుడిగా రాజగోపాల్‌రెడ్డికి కూడా తన ప్రాంత ప్రజలకుతెలంగాణ పర్యాటకం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉండదా? అని ప్రశ్నించారు. హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతి ఎకరాకూ నీళ్లు ఇస్తున్నారని, ప్రతి ఐదువేల ఎకరాలకూ ఒక లిఫ్ట్ పెడుతున్నారని, కానీ తమ నియోజకవర్గానికి ఒక లిఫ్ట్‌లేదని, కాలువ లేదని, చెరువు లేదని ఇలాగైతే మునుగోడు ప్రజలు ఏం కావాలని ప్రశ్నించారు. తనను ఎన్నుకున్న ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని నిలదీశారు. తనకు మాట్లాడటం చేతకాదా? అని ఆగ్రహం మిగతా 2లో..



## సిఎం రేవంత్, పొంగులేటిది వాటాల బంధం

- కొడంగల్-నారాయణపేట లిఫ్ట్ కాంట్రాక్ట్ పొంగులేటి కంపెనీకే అప్పగించిన సీఎం
- పొంగులేటిని బర్తరఫ్ చేయాల్సిందే
- స్పందించకుంటే గవర్నర్‌కు ఫిర్యాదు
- గన్‌పార్క్ వద్ద ఎమ్మెల్యేలతో కలిసి బీఆర్‌ఎస్ అగ్రనేత కేటీఆర్ నిరసన

2 లో..



## గ్యాస్ కష్టాలు..

- 45 రోజులకు గ్యాస్ బుకింగ్ ప్రక్రియ • వాణిజ్య గ్యాస్‌కు తప్పని తిప్పలు

రామన్నపేట, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న భీకరయుద్ధ ప్రభావం సామాన్యుని వంటింట్లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ఇక్కడ గ్యాస్ నిల్వలు తగ్గిపోతున్నాయి. దీంతో గ్యాస్ సిలిండర్ల మిగతా 2లో..

### అమెరికాతో సంధికి ఇరాన్

## ఐదు షరతులు



- అంగీకరిస్తేనే చర్చలు జరుపుతామని స్పష్టం • అమెరికా, ఇజ్రాయెల్ వెంటనే దాడులు ఆపాలి • భవిష్యత్తులో కూడా దాడులు చేయకూడదు • అమెరికా హామీలు అమలు చేసేలా బాధ్యత తీసుకుంటామని 'చర్చల కూటమి' హామీ ఇవ్వాలి • అమెరికా నుంచి సూత్రప్రాయ అంగీకారం • త్వరలోనే తాత్కాలిక కాల్పుల విరమణపై ప్రకటన • పాక్, ఈజిప్ట్, తుర్కియే, సౌదీ దౌత్యవర్గాల వెల్లడి • పాక్‌లో నాలుగు దేశాల విదేశాంగ మంత్రుల భేటీ • చర్చలు అంటూనే భూతల దాడులకు అమెరికా అధ్యక్షుడి ప్లాన్: ఇరాన్ స్పీకర్



ఇస్లామాబాద్/దుబాయ్/న్యూఢిల్లీ: అమెరికాతో సంధి చర్చల కోసం ఇరాన్ ముందుకొచ్చింది. కానీ ఐదు షరతులను ముందు పెట్టింది. వాటికి అంగీకరిస్తేనే చర్చలు జరుపుతామని స్పష్టం చేసింది. ముఖ్యంగా వెంటనే దాడులు నిలిపివేయాలని, భవిష్యత్తులో భద్రతకు హామీ ఇవ్వాలని పేర్కొంది. అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధ విరమణ కోసం ప్రయత్నిస్తున్న పాకిస్థాన్, ఈజిప్ట్, తుర్కియే, సౌదీ అరేబియా దేశాల ఉన్నతస్థాయి దౌత్యవర్గాలు ఈ వివరాలను వెల్లడించాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ఉపశమనం దిశగా ఇదొక కీలక అడుగు అని పేర్కొన్నాయి. అమెరికా, ఇరాన్ త్వరలోనే కాల్పుల విరమణ ప్రకటించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశాయి. అమెరికాతో యుద్ధం నిలిపివేతపై చర్చల కోసం ఇరాన్ ప్రాథమికంగా పెట్టిన ఐదు షరతులు.. ఒకటి వెంటనే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలి. రెండోది భవిష్యత్తులో దాడులు చేయబోమని ఆ రెండు దేశాల నుంచి కచ్చితమైన హామీ అందాలి. మూడోది ఇరాన్ డిమాండ్లను అమెరికా పరిగణనలోకి తీసుకునేలా చూస్తామని, అమెరికా హామీలు అమలు చేసేలా బాధ్యత తీసుకుంటామని పాకిస్థాన్, ఈజిప్ట్, సౌదీ, టర్కీ గట్టి హామీ ఇవ్వాలి. నాలుగోది యుద్ధంతో ఇరాన్‌లో జరిగిన నష్టానికి తగిన పరిహారం అందేలా చూడాలి. చివరిగా ఆంక్షల ఎత్తివేత, హోర్ముజ్ జల సంధిపై మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 303 వార్త వేదిక సూర్య || సోమవారం, 30 మార్చి, 2026 ||

# దళితులంటే కెసిఆర్‌కు చిన్నచూపు

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆదివారం శాసనసభలో సీఎం మాట్లాడారు. తెలంగాణ సాధిస్తే.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని కేసీఆర్ చెప్పారని, దీంతో జి.వివేక్, కడియం శ్రీహరి, విజయ రామారావు, ఎవరో ఒకరు సీఎం అవుతారని భావించామని అన్నారు. వికారాబాద్‌కు చెందిన చంద్ర శేఖర్‌ను సీఎంను చేస్తానని నమ్మించారని చెప్పారు. కానీ, రాష్ట్రం ఏర్పడ్డాక.. దళితులకు పరిపాలన చేతకా దని, తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాట న్నింటినీ పరిష్కరించాలంటే దొర మాత్రమే ముఖ్యమం త్రి కావాలని కేసీఆర్ అన్నారని తెలిపారు. దళితుడు సీఎం కావడానికి వీల్లేదంటూ అత్యంత అవమానకరంగా నట్టేట ముంచారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనూ దళిత వర్గాలకు తగిన

ప్రాధాన్యం కల్పించలేదని విమర్శించారు. దళిత వర్గానికి చెందిన భట్టివిక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఉంటే కేసీఆర్ ఓర్వలేకపోయారని సీఎం రేవంత్ అన్నారు. వివక్ష ప్రదర్శించి కాంగ్రెస్‌కు చెందిన 15మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకు న్నారని తెలిపారు. తద్వారా భట్టిని ప్రతిపక్ష నేతగా తొల గించి పైశాచికానందం పొందారని మండిపడ్డారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, సభలోకి రానివ్వకపోయినా ఎదుర్కొని.. భట్టివిక్రమార్క పాదయాత్ర చేపట్టి ప్రజా జీవితంలో రాణించారని చెప్పారు. అందువల్లే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు ఆర్థికమంత్రి హోదా కూడా దక్కిందని అన్నారు. దళితులను చిన్నచూపు చూసే కేసీఆర్‌కు కనువిప్పు కలగాలనే ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టామని తెలిపారు. గత బీఆర్ఎస్ మంత్రి వర్గంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, దయాకర్‌రావు నలుగురూ రావులే ఉంటే.. తమ ప్రజా ప్రభుత్వంలో మంత్రులుగా భట్టివిక్రమార్క, దామోదర రాజనరసింహ, జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క ఉన్నారని రేవంత్ అన్నారు. ''ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెడితే.. నాటి ఆర్థిక మంత్రి అవమానించేలా మాట్లాడటం, నీకు చేతకాదు.. అవగాహన లేదు.. నువ్వు నడపలేవు అనడం ఏంటి? దొరలు మాత్రమే బడ్జెట్ పెట్టగలరని భట్టిని టార్గెట్ చేసి మాట్లాడటం తెలంగాణ సమాజానికి మంచిదా?'' అని రేవంత్ ధ్వజమెత్తారు. 140 ఏళ్ల కింద ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకుందని, అద్భుత రాజ్యాంగాన్ని దళిత వర్గానికి చెందిన అంబేద్కర్ ద్వారా తీసుకొచ్చార ని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. ఇప్పుడు దళిత వర్గానికి చెందిన మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించుకుందని చెప్పారు. అక్రమ మైనింగ్‌లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం ఉన్నా, రేవంత్‌రెడ్డి కుటుంబం ఉన్నా.. ఆధారాలను సీబీసీఐడీకి ఇవ్వాలని, వారు విచారణ జరిపి చర్యలు చేపడతారని సీఎం రేవంత్ అన్నారు. ''మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలంటూ సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. మొదట మీకు సిగ్గుంటే.. సభకు రాని చంద్రశేఖర్‌రావుతో రాజీనామా చేయించాలి. కోటి 10 లక్షల జీతం తీసుకొని సభకు రాకుండా ఇంట్లో ఉన్నాయన రాజీనామా చెయ్యడట. జీతం వాపస్ ఇయ్యడట. కానీ, రోజూ 18 గంటలు పనిచేస్తూ నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టించి లక్షలాది మంది గిరిజన, దళిత, ఆదివాసీలకు ఇచ్చి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చెయ్యాలా? మీరు చెప్పింది వినకపోతే రాజీనామా చేయాలా? మీ తాతలు దిగొచ్చినా అది జరగదు. ప్రతిపక్ష రాజకీయ పార్టీగా ప్రభుత్వాన్ని ప్రశ్నించొచ్చు. కానీ, మేం చెప్పినట్లే ప్రభుత్వం నడవాలన్న అహంకారం మంచిది కాదు'' అని సీఎం హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతిని కొనసాగించిన బీఆర్ఎస్ వారు.. సభలో ఆ అంశంపై ఉపన్యాసాలివ్వడం హాస్యాస్పదమని రేవంత్ అన్నారు. 2014లో టీడీపీ నుంచి గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరుగా వెళ్లారని గుర్తు చేశారు. పక్క పార్టీ సింబల్‌తో గెలిచిన వారిని తీసుకొని మంత్రులను చేసి.. ఇప్పుడు వాళ్లే ఇక్కడకు వచ్చి పార్టీ ఫిరాయింపుల గురించి.. పెద్ద పెద్ద నినాదాలు ఇస్తుంటే సిగ్గనిపిస్తోందని వ్యాఖ్యానించారు. 2018 తర్వాత కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలనూ తీసుకొని మంత్రి పదవులు ఇచ్చారని, అప్పటి మంత్రులే ఈ రోజు సీతక్కను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ''దుష్ట సంస్కృతికి జాతి పితామహులు మీరు. అలాంటి వాళ్లు.. వారికి వారే సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నారు'' అని రేవంత్ ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు తమ్ముడు, మామ, బావమరిది.. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ పరిధిలో ప్రైవేటు కంపెనీని బెదిరించి వందల ఎకరాలు బదలాయించుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. దీనిపై హౌస్ కమిటీ వేయడానికి సిద్ధమేనన్నారు. దీనికి హరీశ్‌రావు, కేటీఆర్ ఒప్పుకొంటే వెంటనే హౌస్ కమిటీ వేస్తామన్నారు. హరీశ్‌రావు నిజాయితీపరుడని కేటీఆర్, వెంకటరమణారెడ్డి నమ్మితే హౌస్ కమిటీకి ఒప్పుకోవాలన్నారు. పరిశ్రమల యజమానులను బెదిరించి.. ధరణిని అడ్డు పెట్టుకుని.. వందల ఎకరాలు స్వాహా చేశారని, ఇప్పుడు బకెట్లో బురద తెచ్చి మంత్రిపై చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబంలో తగాదాల వల్లే సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ''సభలోనే విచారణకు ఆదేశించాక.. నువ్వు చేసిన పనికి, నీ బ్లాక్‌మెయిల్ కోసం నేను కూడా ఇరుక్కున్నానంటూ కేటీఆర్ హరీశ్‌రావుపై దాడి చేయడంతో ఈ రోజు సభను జరగకుండా చేయాలని చూస్తున్నారు. వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. ప్రభుత్వానికి సహకరించండి. మీ వద్ద ఉన్న సమాచారాన్ని సీబీసీఐడీ అధికారులకు ఇవ్వండి'' అని సీఎం అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ అనుచరులు ఎంతో మంది అక్రమంగా భూములను ఆక్రమించుకుంటే.. అక్కడి కలెక్టర్ అందరినీ జైలుకు పంపారని తెలిపారు. ఆ భూములను కాపాడుకునేందుకు, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడేందుకు.. తమ మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తామంటే ఊరుకోబోమన్నారు. ''మీ పప్పులు ఉడకవు. మంత్రాలకు చింతకాయలు రాలవు. ఆ కాలం ఎప్పుడో పోయింది. ఇక్కడ ఉన్నది రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క. మీ ఉడత ఊపులకు భయపడే కాలం చెల్లిపోయింది'' అని హెచ్చరించారు. రాజకీయంగా ఎటువంటి వ్యతిరేకత ఉన్నా.. కడియం శ్రీహరి నిబద్ధత, నిజాయితీ కలిగిన సీనియర్ నాయకుడు అని అన్నారు. కేసీఆర్‌తో సమానమైన కడియంను అవమానించేలా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. బీఆర్ఎస్ సభ్యుడు అనుచితంగా వ్యవహరిస్తే.. కేటీఆర్, హరీశ్‌రావు ఖండించరా? అని ప్రశ్నించారు. పాడి కౌశిక్‌రెడ్డి సభలో కడియం శ్రీహరి పట్ల ప్రదర్శించిన హావభావాలు, అవమానకర తీరుపై స్పందించి.. సభలో సత్సంప్రదాయం అమలయ్యేలా అసెంబ్లీ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. హరీశ్‌రావు కోరినట్లుగా తక్షణమే ఎథిక్స్ కమిటీని నియమించి.. కౌశిక్‌రెడ్డి తీరుపై నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీ సభ్యులకుసూచనలివ్వడం అలవాటుగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. బీఆర్ఎస్ కోరుతున్నట్లుగా హౌస్ కమిటీ వేయాలని బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సూచించడంపై సీఎం స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ నాయకులకు ఏటీఎంలా మారిందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా పలు సందర్భాల్లో ఆరోపించారని గుర్తు చేశారు. ''కేసీఆర్‌ను లోపల వేయడం మీ వల్ల కాదు.. కాంగ్రెస్ వాళ్లు జైల్లో పెట్టలేరు.. కాళేశ్వరం కేసును సీబీఐకి బదిలీ చేయండి.. 48 గంటల్లో జైల్లో పెడతామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెబితే.. ఆయన మాటలు నమ్మి.. ఏదో చేస్తారని సీబీఐ విచారణకు అప్పగించాం. కానీ, ఎనిమిది నెలలు గడిచినా.. ఏం జరిగిందో మీరు చూస్తున్నారు కదా! బీజేపీ ఎమ్మెల్యేలు ముందుగా కాళేశ్వరం విచారణ సంగతి తేల్చాలి. సీబీఐ విచారణ జరగకుండా ఢిల్లీలో తొక్కిపెట్టి.. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై.. ఓట్లు, సీట్లు పంచుకుంటున్నాయి. కేసీఆర్‌ను, హరీశ్‌రావును జైల్లో పెట్టాక.. మాకు సలహాలు, సూచనలు చేస్తే వింటాం'' అని అన్నారు. 2014 నుంచి రాఘవ సంస్థపై ఆరోపణల వరకు సీబీసీఐడీ విచారణకు ఆదేశించామని చెప్పారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు అడిగిన పనులు చేయలేదనే కారణంతోనే బ్లాక్‌మెయిల్‌కు దిగారని ఆరోపించారు. అక్రమాలను నియంత్రించి ఆదాయం పెంచే ప్రయత్నం ఖనిజ సంపదలో జరుగుతున్న అక్రమాలు, వస్తున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని ఇసుక, క్రషర్స్, గ్రానైట్స్ విషయంలో అక్రమాలను నియంత్రించి.. పారదర్శకంగా ఆదాయం పెంచేందు కు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.

## సభలో 'పాడి' ప్రవర్తనపై తీవ్ర దుమారం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

శాసనసభలో ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై తీవ్ర దుమారం రేగింది. సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల ఆయన ప్రవర్తించిన తీరును మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుబట్టారు. బీఆర్ఎస్ సభ్యు లు స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో కడియం శ్రీహరి మాట్లాడుతుండగా.. కౌశిక్‌రెడ్డి ఆయనను తుపాకీతో కాల్చేస్తానన్నట్లుగా హావభావాలు ప్రదర్శించారని కాంగ్రె స్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. కడియంను చంపేస్తాన న్నట్లుగా కౌశిక్‌రెడ్డి ప్రవర్తన ఉందన్నారు. దళిత నేత పట్ల కౌశిక్‌రెడ్డి దురహంకారంగా ప్రవర్తించారని, ఆయన నుంచి దళిత సభ్యులకు సభలో రక్షణ లేకుండా పో యిందని అన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి వ్యక్తి శాసనసభలో ఉండడానికి అర్హుడు కాదని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయడంతోపాటు సభ నుంచి సస్పెండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తన మార్చుకోవాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ హెచ్చరించారు.

### నిరసనల మధ్య బిల్లులకు ఆమోదం..

ఆదివారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మైన వెంటనే.. బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. హౌస్ కమిటీ వేయాలని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. వారి నిరసనల మధ్యనే.. తొలుత ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే ఎ.గోవిందనాయక్ మృతికి సభ రెండు నిమిషాల పాటు సంతాపం తెలిపింది. అనంతరం ఐదు బిల్లులను ప్రవేశపెట్టారు.

## తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలకు ఉచిత విద్య హక్కు ఉంది. ఆర్టికల్ 24 ప్రకారం ప్రమాదకర పనుల్లో బాల కార్మికుల నిషేధం ఉంది. అనాథలు, నిరాశ్రయ పిల్లలు, నేరాల్లో చిక్కుకున్న పిల్లల సంరక్షణ కోసం జువెనైల్ జస్టిస్ యాక్ట్ (2015) ఉంది. పిల్లలపై లైంగిక దాడులు, వేధింపుల నుంచి రక్షణ కోసం పోక్సో చట్టం (2012) ఉంది. విద్యా హక్కు చట్టం (2009) ఉంది. 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదని బాల కార్మిక చట్టం ఉంది. బాల్య వివాహాల నిషేధం చట్టం ఉంది. పిల్లల హక్కులు, రక్షణ విషయంలో అనేక అంతర్జాతీయ ఒప్పందాలు కూడా ఉన్నాయి. మహిళల విషయానికి వస్తే, గృహ హింస నుంచి వాళ్లకు భద్రత కల్పించడం కోసం చట్టం ఉంది. లైంగిక నేరాలకు సంబంధించి నిర్భయ లాంటి చట్టాలున్నాయి. వరకట్న నిషేధ చట్టం ఉంది. మహిళల గౌరవం – హక్కుల పరిరక్షణకు చట్టం ఉంది. ఇక వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించి మన దేశంలో చట్టాలు ఉన్నాయి. పిల్లలు తమ తల్లి దండ్రులను చూసుకోవడం చట్టబద్ధ బాధ్యతగా చేస్తూ "maintenance and welfare of parents and senior citizens act 2007" ఉంది. ఇలా చాలా చట్టాలు ఉన్నప్పటికీ సమాజంలో తల్లిదం డ్రుల సంరక్షణ విషయంలో జరుగుతున్న వివక్ష, నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న సంఘటనలు అందరం చూస్తున్నాం. బతికున్నప్పుడు గుప్పెడు మెతుకులు పెట్టని బిడ్డలు, చనిపోయాక ఆస్తుల కోసం కొట్లాడుకుంటున్న సందర్భం అత్యంత దురదృష్టకరమని" అన్నారు. పురాణాలలో మాతృ పితృ భక్తికి మారుపేరుగా నిలిచిన శ్రవణ కుమారుడి కథను సభలో వివరించారు. తల్లిదండ్రులను ప్రేమించడంలో అందరూ శ్రవణ కుమారుడిని ఆదర్శంగా తీసుకుంటే వారి బాగోగుల గురించి ఎలాంటి చట్టాలు, నిబంధనలు రూపొం దించాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రఖ్యాత దుస్తుల వ్యాపారి రేమండ్స్ మాజీ అధినేత, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజయ్ పథ్ సింఘానియా దృష్టాంతాన్ని కూడా సభలో ప్రస్తావించారు. వేలకోట్లు ఆర్జించిన గొప్ప వ్యాపారవేత్త విజయ్ పథ్ సింఘానియా ఆస్తి సర్వస్వాన్ని కుమారుడికి గిఫ్ట్ డీడ్ రూపంలో అప్పగించిన తర్వాత ఆయన జీవితం ఏ విధంగా విషాదకరంగా మారిన సంఘటనను వివరించారు.

## రేవంత్, పొంగులేటిది వాటాల బంధం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 29:

మంత్రి పొంగులేటి, సీఎం రేవంత్‌రెడ్డిది వాటాల బంధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కొడంగల్-నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్ట్‌ను మంత్రి కంపెనీకి అప్పగించారని, రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న భూదందాలు చూస్తే వారు, వారి అనుచరుల వాటాల విషయం తెలిసిపోతుందని చెప్పారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడి ప్రజాధనాన్ని లూటీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చే యాల్సిందేనని డిమాండ్ చేశారు. సర్కార్ స్పందించకుంటే గవర్న ర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టంచేశారు. అవసరమైతే ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లి ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతామని హెచ్చరిం చారు. ఆదివారం అసెంబ్లీ ఎదుట గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే లతో కలిసి నిరసన తెలిపారు. 'మైనింగ్ మాఫియాకు ప్రభుత్వ వత్తాసు సిగ్గు సిగ్గు..రేవంతూ! పొంగులేటి దోపిడీలో ఎంతున్నది నీ వంతు?' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదా లతో హోరెత్తించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌ను ఆధారాలతో అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు చేయడం వల్ల ప్రభుత్వం కలవరపడ్డదని చెప్పారు. ప్రభుత్వమే ఇచ్చిన డాక్యుమెం ట్ల ఆధారంగా పొంగులేటి అవినీతి వ్యవహారాన్ని బహిర్గతం చేశారని గుర్తుచేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ఇతర కంపెనీలపై చర్యలు తీసుకున్న ప్రభుత్వం 'రాఘవ'ను ఎందుకు వదిలిపెట్టిందని ప్రశ్నిం చారు. మంత్రి కంపెనీ కావడం..ముఖ్యమంత్రి పాత్ర ఉండటం వల్లే అధికారులు ఉపేక్షించారని అనుమానం వ్యక్తంచేశారు. రాఘవ కంపెనీ అక్రమాలను హరీశ్‌రావు బయటపెట్టడంతో ఉలిక్కిపడ్డ ముఖ్యమంత్రి నిండు సభలో అంగీకరించారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ సర్కారే బయటపెట్టిందని బీఆర్ఎస్‌పై దాడిచేసిన తీరు చూసి తెలంగాణ ప్రజలు ఏవగించుకున్నారని స్పష్టంచేశారు.




## గ్యాస్ కష్టాలు..

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరో 15 రోజులు పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్యాస్ కొరత తీవ్రరూపం దాల్చుతుందని డీలర్లు అభిప్రాయపడుతున్నారు.

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్యాస్ కనెక్షన్ల వివరాలు

| జిల్లా | ఉజ్వల | దీపం | సాధారణం |
|---|---|---|---|
| నల్లగొండ | 68,295 | 99,537 - | 3,16,268 |
| సూర్యాపేట | 44,322- | 55,537- | 2,66,515 |
| యాదాద్రి | 12,897 - | 48,950 - | 1,44,175 |

### 45 రోజులకు గ్యాస్ బుకింగ్ ప్రక్రియ.

సిలిండర్లను తెప్పించుకునేందుకు ఆన్లైన్లో ముందస్తుగా బుక్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆన్లైన్ ప్రక్రియ కొనసాగడం లేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సిలిండర్ పొందిన 10 రోజుల తర్వాత ఆన్లైన్ ప్రక్రియ సజావుగా సాగేదని ప్రస్తుతం సిలిండర్ కోసం 45 రోజులు ఆగాల్సిన పరిస్థితి ఏర్పడింది అని ఆన్లైన్లో ప్రయత్నించినప్పటికీ ఇలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### డెలివరీకి తప్పని తిప్పలు..

యాదాద్రి జిల్లా వ్యాప్తంగా గ్యాస్ కొరత తీవ్ర కలకలం రేపుతున్నది. మొన్నటి దాకా గ్యాస్ బుక్ చేసిన రెండు రోజుల్లోనే ఇంటిముందు వాలేది. కానీ, బుక్ చేసి ఇప్పటికే పది రోజులు గడిచినా గ్యాస్ సిలిండర్ అందడం లేదని నగర వినియోగదారులు వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే బుక్ చేసిన తరువాత నెల ఆగాల్సి వస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. మరోవైపు, అలాంటి పరిస్థితి లేదని, గ్యాస్ సరఫరా సక్రమంగానే ఉన్నదని ఏజెన్సీలు వినియోగదారులకు సందేశాలు పంపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధంగా గ్యాస్ కొరత దడ పుట్టిస్తున్నది. ఇంకోవైపు, వాణిజ్య గ్యాస్ సైతం మంటలు రేపుతున్నది. హోటళ్ల నిర్వాహకులు పరిస్థితి సంక్లిష్టంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. . . దీనిపై గ్యాస్ డీలర్లను ఆరా తీయగా తమకు గ్యాస్ సిలిండర్ల లోడ్ రావడం ఆలస్యమవుతున్నదని చెప్తున్నారు. గతంలో ఇండెంట్ పెట్టగానే మరుసటి రోజు లోడ్ వచ్చేదని, కానీ ఇప్పుడు రెండు మూడు రోజులు వెయిటింగ్ చూపిస్తున్నదని చెప్తున్నారు. దీంతో వినియోగదారులకు గ్యాస్ డెలివరీ ఆలస్యమవుతున్నదని వివరిస్తున్నారు. గ్యాస్ నిల్వలకు అంతరాయం లేకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని హోటల్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు

### కేంద్రం ఆంక్షలు..

యుద్ధం కారణంగా ఆందోళన చెందుతున్న వినియోగదారులను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు నిర్ణయాలు మరింత భయపెడుతున్నాయి. ఇప్పటికే గృహ వినియోగ సిలిండర్ ధర రూ.60 పెంచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఆంక్షలు విధిస్తున్నది. గ్యాస్ బుకింగ్ మధ్య గడువును 25 రోజులకు పెంచింది. కస్టమర్ ఈరోజు గ్యాస్ బుక్ చేసుకుంటే, మళ్లీ 25 రోజుల తర్వాతే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికితోడు గ్యాస్ డెలివరీ సమయంలోనే ఓటీపీ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేసింది. గృహ వినియోగాలకు ఉపయోగించే గ్యాస్ పక్కదారి పట్టకుండా ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది.

### వాణిజ్య గ్యాస్‌కు తప్పని తిప్పలు

మరోవైపు, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల బుకింగ్స్‌ను దాదాపు మూసివేసింది. మొదటి ప్రాధాన్యం గృహ వినియోగ అవసరాలకు ఇవ్వాలని, కమర్షియల్‌కు పరిమితం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో హోటళ్లు, ఇతర ఫుడ్‌కు సంబంధించిన వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారికి దాదాపుగా గ్యాస్ డెలివరీని బంద్ చేయడంతో హోటళ్లు నిర్వహించలేని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ కొరతతో పలు హోటళ్ల నిర్వాహకులు తమ ఔట్‌లెట్ సేవలను తగ్గించారు.

## గోదావరి పుష్కరాలపై ఇంజినీర్ల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

తాత్కాలిక పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల నిర్మాణం, విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించే భక్తులు, పర్యాటకులకు ఇబ్బందులు రాకుండా ప్రాంతాల మధ్య కనెక్టివిటీ సరిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఈ సందర్భంగా అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, సిఎస్ రామకృష్ణారావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమెరికాతో 'సంధి'కి ఇరాన్ ఐదు షరతులు..

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ హక్కు వంటి అంశా లను పరిగణనలోకి తీసుకోవాలి.

ఇరాన్ పెట్టిన షరతుల విషయంలో నాలుగు దేశాల చర్చల కూటమికి అమెరికా నుంచి సూత్రప్రాయ అంగీకారం వచ్చిందని దౌత్యవర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే మధ్యవర్తిత్వం కోసం తగిన రోడ్‌మ్యాపను సిద్ధం చేసేందుకు ఇస్లామాబాద్‌లో చర్చల కూటమి సమావేశం జరుగుతోందని తెలిపాయి. చర్చల్లో ఇరాన్ పాల్గొనేందుకు వీలుగా.. త్వరలోనే తాత్కాలికంగా కాల్పుల విరమణ లేదా దాడుల నిలిపివేతపై ఇరువర్గాల నుంచి ప్రకటన వెలువడే అవకాశం ఉందని వివరించాయి. అమెరికా, ఇరాన్ యుద్ధ విరమణ దిశగా పాకిస్థాన్ చొరవ తీసుకుంది. ఈజిప్ట్, తుర్కియే, సౌదీ అరేబియాలతో చర్చల కూటమిగా ఏర్పడి అటు అమెరికాతో, ఇటు ఇరాన్‌తో మాట్లాడుతోంది. ఆ ప్రయత్నాలు కొంత ఫలించి ట్రంప్ 15 సూత్రాల ప్రణాళికను పాకిస్థాన్ ద్వారా ఇరాన్‌కు పంపారు. వాటిని ఇరాన్ పూర్తిగా తిరస్కరించి, తన డిమాండ్లను ముందు పెట్టింది. వాటిని అమెరికా తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఇరువైపులా ఒత్తిడి చేసిన చర్చల కూటమి దేశాలు.. కొంత సానుకూలత తీసుకువచ్చినట్టు దౌత్యవర్గాలు చెబుతున్నాయి. దీనితో చర్చల కూటమి పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో సమావేశాలను ఏర్పాటు చేసింది. ఆదివారం పాక్, ఈజిప్ట్, తుర్కియే, సౌదీ విదేశాంగ మంత్రులు ఇషాక్ దార్, బద్ర్ అబ్దెలాట్టీ, హకాన్ ఫిదాన్, ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ సమావేశమయ్యారు. యుద్ధ విరమణ కోసం మధ్యవర్తిత్వం పశ్చిమాసియాలో పరిస్థితులు, పరస్పర ప్రయోజనాలపై చర్చించారు. నాలుగు దేశాల చర్చల కూటమి ప్రయత్నాలు ప్రస్తుతానికి సానుకూలంగానే కనిపిస్తున్నాయి. ఇస్లామాబాద్‌లో జరిగే చర్చల్లో ఎలాంటి ఫలితం వెలువడుతుంది? దాని తర్వాత అమెరికా, ఇరాన్ ప్రతినిధులు నేరుగా చర్చల్లో పాల్గొంటారా? కాల్పుల విరమణ, హోర్ముజ్‌ను తెరవడంపై ఎలాంటి నిర్ణయాలు రావొచ్చనేది చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా వచ్చే వారం రోజులు కీలకమని.. ఏప్రిల్ తొలివారంలో ఉద్రిక్తతలకు పరిష్కారం లభించే అవకాశం ఉందని దౌత్యవేత్తలు చెబుతున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చేతిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పావుగా మారారని.. జెఫరీ ఎప్‌స్టీన్ కేసును అడ్డుపెట్టుకుని ట్రంప్‌ను ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధి ఆరోపించారు. ఒకవేళ ట్రంప్ ఇరాన్‌పై భూతల దాడులకు దిగితే.. అమెరికా సైనికులు పర్షియన్ గల్ఫ్ సముద్రంలోని షార్క్ చేపలకు ఆహారంగా మారుతారని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో మౌలిక సదుపాయాలు, ప్రజల ఇళ్లకు భారీగా నష్టం జరిగిందని ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధి ఫతేమె మొహజెరానీ తెలిపారు. ఈ క్రమంలో ఎలాంటి చర్చలైనా సరే.. తమకు నష్టపరి హారం చెల్లించడం, హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ అధికారాన్ని గుర్తించడం తమ కీలక డిమాండ్లు అని చెప్పారు. సుస్థిర శాంతి దిశగా అడుగులు పడాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## నిధులన్నీ ముఖ్యమంత్రి, మంత్రులకేనా?

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తంచేశారు. సొంత ప్రభుత్వం ఉండి కూడా తన ప్రజలకు న్యాయం చేయలేకపోతే, మాట్లాడకపోతే నేరమని అన్నారు. ఒకవేళ తమ ప్రాంత ప్రజలకు న్యాయం చేయలేకపోతే ఈ పదవిలో ఉండటం కూడా అన్యాయమని, ఉండేందుకు అనర్హుడునని వ్యాఖ్యానించారు. 'రెండున్నరేండ్లుగా బాధపడుతూ మనోవేదన చెందుతున్నాను. ఇప్పుడు సమయం వచ్చింది కాబట్టి, అన్నీ అంశాలను బయటపెడుతున్నాను' అని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ ప్రభుత్వం ప్రాంతాలు, నియోజకవర్గాలు, ప్రజల మీద వివక్ష చూపించొద్దని కోరారు. అందర్నీ సమానంగా చూడాలని, వారంతా తెలంగాణ ప్రజలేనని గుర్తించాలని హితవు పలికారు. ఉదయస ముద్రం కాలువలు పూర్తి చేసి నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకర్గాల్లోని లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'రిజర్వాయర్లు పూర్తి చేసి హెడ్‌వర్క్ పూర్తి చేయకుండా, కాలువలు తవ్వకుండా పొలాలకు నీళ్లు ఎలా వస్తాయి? పనులు నత్తనడకన సాగుతున్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదు. ప్రస్తుతం డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేగా అత్యంత బాధతో ఈ విషయం చెప్తున్నా ను' అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి, మంత్రు ల నియోజకవర్గాల్లోనే పనులు చేస్తూ, ఆ కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో మాత్రం బిల్లులు ఇవ్వ డం లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు లేకుండానే మంత్రులు, ముఖ్యమంత్రి ఉన్నారా? అని ప్రశ్నించారు.

## ట్రంప్‌పై జన గర్జన

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పరిపాలనా విధానాల ను తప్పుబడుతూ, యుద్ధోన్మాద చర్యలను నిరసిస్తూ శనివారం దేశమంతా 'నో కింగ్స్' నిరసనలు వెల్లువెత్తాయి. అమెరికాలోని 50 రాష్ట్రాలతో పాటు లాటిన్ అమెరికా, యూరప్ దేశాల్లో కూడా ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు జరిపారు. మిన్నెసోటా రాజధాని సెయింట్‌పాల్ కేంద్రంగా జరిగిన ఈ ఆందోళనల్లో నిరసనకారులు ట్రంప్‌నకు వ్యతిరేకంగా కదం తొక్కారు. సెయింట్ పాల్‌లో జరిగిన భారీ ర్యాలీలో లక్ష మంది పాల్గొన్నారు. మాకు రాజులు వద్దు.. ప్రజా పాలన కావాలని నినాదాలు చేస్తూ 'నో కింగ్స్' నిరసన ప్రదర్శనలు జరిపారు. వాషింగ్టన్, లాస్‌ఏంజెలెస్, డాలస్, న్యూయార్క్, ఫిలడెల్ఫియా వంటి నగరాల్లో భారీ ప్రదర్శనలు జరిగాయి. పౌరహక్కులు, ఇమిగ్రేషన్, ఇరాన్‌పై యుద్ధంలో అమెరికా అనుసరిస్తున్న వైఖరిని నిరసనకారులు వ్యతిరేకించారు. లాస్ ఏంజెలెస్‌లో ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. ట్రంప్ పాలనకు వ్యతిరేకంగా గతంలో కూడా అమెరికాలో రెండుసార్లు 'నో కింగ్స్' ర్యాలీలు జరిగాయి. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత దేశంలో జరిగిన అతి పెద్ద ఆందోళనగా తాజా నిరసనలను పేర్కొంటున్నారు.

# మణికొండ క్రికెట్ మైదానంలో అవినీతి ఆరోపణలు

**- సమగ్ర విచారణకు డిమాండ్**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 29 ( వార్త వేదిక సూర్య ) :

క్రీడలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం క్రీడా విధానాన్ని ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం వ్యతిరేక పరిస్థితులు కనిపిస్తున్నాయని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరోపించారు. పూర్వ మణికొండ మునిసిపాలిటీ పరిధిలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించిన క్రికెట్ మైదానం నిర్మాణంలో టెండర్ ఉల్లంఘనలు, అవినీతి జరిగాయని వారు విమర్శించారు.రూ. 3.05 కోట్ల ప్రజా ధనంతో నిర్మించిన ఈ మైదానం నాసిరకం పనితనం వల్ల ప్రస్తుతం వినియోగానికి అనర్హంగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా క్రికెట్ పిచ్ పూర్తిగా దెబ్బతిని ఆటకు పనికిరాని స్థితిలో ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.అదేవిధంగా, 19 నవంబర్ 2025న మైదానం ప్రారంభోత్సవం జరగగా, పనులకు సంబంధించిన టెండర్లు మాత్రం 27 నవంబర్ 2025న పిలవబడటం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. టెండర్ ప్రక్రియకు ముందే ప్రారంభోత్సవం నిర్వహించడం పారదర్శకతకు విరుద్ధమని, తెలంగాణ మునిసిపల్ చట్టం--2019కు భిన్నమని వారు ఆరోపించారు.ఇకపోతే, స్థానిక నవజ్యోతి యువజన సంఘం అనేక సంవత్సరాలుగా మైదానాన్ని ఆక్రమణల నుండి కాపాడుతూ, స్వంత నిధులతో క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని ప్రశంసించారు. ప్రభుత్వం విఫలమైన చోట సంఘం సేవలు అభినందనీయమని తెలిపారు.



భారత రాష్ట్ర సమితి నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, విజయలక్ష్మి, మొహమ్మద్ ఆరిఫ్, రాజేంద్ర ప్రసాద్, సుమ నళిని, చెరుకూరి బాలాజీ తదితరులు డిమాండ్ చేశారు



## ప్రజల ఫిర్యాదుకు స్పందించిన డిఎంసీ కృష్ణ మోహన్ రెడ్డి

**-- తక్షణ స్పందనపై కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 29 ( వార్త వేదిక సూర్య ) :



మణికొండ డివిజన్ పరిధిలోని యాంబియన్స్ కోర్ట్ యార్డ్ గేటెడ్ కమ్యూనిటీ ముందు పేరుకుపోయిన వ్యర్థాల వల్ల రహదారిపై ప్రయాణించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న సమస్యను పరిష్కరించా లంటూ నర్సింగ్ సర్కిల్ డిఎంసీ కృష్ణ మోహన్ రెడ్డిని స్థానికులు అభ్యర్థించారు. ఈ అభ్యర్థనకు స్పందించిన జిహెచ్ఎంసీ అధికారులు ఆదివారం వెంటనే చర్యలు తీసుకుని, అక్కడి వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ చర్యతో స్థానికులు, రహదారి వినియోగదారులు ఉపశమనం పొందారు. సమస్యపై తక్షణ స్పందన చూపిన అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్ట్ బిల్లును ఆమోదించడం అర్హనీయం

**కిషన్ రాజ్ చౌహాన్**

హైదరాబాద్ మార్చి 29 వార్తా వేదిక సూర్య



న్యాయవాదుల భద్రతకు రూపొందించిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని చైర్మన్, టిపిసిసి లీగల్ సెల్ ఆదివారం హైదరాబాద్ జిల్లా లీగల్ సెల్ మీటింగ్ లో హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ జిల్లా లీగల్ సెల్ మీటింగ్ లో కిషన్ రాజ్ చౌహాన్ మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడుల ఘటనలను కట్టడి చేయడంతో పాటు వారికి రక్షణ కల్పించేందుకు ఈ బిల్లు ఉ పయోగపడుతుందని అన్నారు. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్‌గా శ్రీ పొన్నం అశోక్ గౌడ్ గారు న్యాయవాదుల రక్షణ చట్టం (రూఽజశీఙ్ఖవం్రాతీశీవవ్ఱశీఅ-ూాఙ్) తప్పకుండా అమలులోకి వచ్చేలా, తనవంతుగా ముందుండి రిప్రజెంటేషన్ ఇస్తూ, తీవ్ర కృషి చేశారు. గతంలో జరిగిన అడ్వకేట్ దంపతులు వామనరావు హత్యల నేపథ్యంలో న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలిపారు. న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా ఈ చట్టం మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ బిల్లుకు ఆమోదం తెలపడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి వర్మ, అశోక్ రెడ్డి, రాజ్ కుమార్, సాయి చంద్, వేణు గోపాల్, వెంకన్న గౌడ్, సుధాకర్, బంద తరుణ్, ప్రోనీత్ సింగ్ పవార్, పద్మావతి, శ్రీకాంత్, జ్యోతి, శ్రీలత, చంద్ర శేఖర్, విజయ్ కుమార్, కృష్ణ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోదీ "మన్ కీ బాత్"తో ప్రజలతో నేరుగా అనుసంధానం



**బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 29 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదన్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఆదివారం బీజేపీ కార్యకర్త సతీశ్ సంగ్మే నివాసంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 132వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని ఘనంగా వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో బూత్ నెం. 379లో జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం దేశ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని పెంపొందిస్తూ, సమాజంలోని వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతు



గౌడ్, వెంకట రమణ గుప్తా, మజార్ బబ్లూ, భాయ్, డివిజన్ మహిళ మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ, దయానంద్, సాయి భాయ్ భోంస్లే, విజయ్ కుమార్, శివ, విజయ్, ఎన్ను శంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రామరావు, కిరణ్ మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరాంపల్లి పాఠశాలలో ఘనంగా 'ఉల్లాస్' పరీక్ష

**-- 199 మంది అభ్యర్థుల భాగస్వామ్యం**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 29 ( వార్త వేదిక సూర్య ) :


రాజేంద్రనగర్ సర్కిల్--19 పరిధిలోని జీహెచ్ఎంసీ వార్డ్ నం. 68లో ఉన్న శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉల్లాస్ పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 199 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అందులో 68 మంది పురుషులు, 131 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళల అధిక పాల్గొనడం ప్రజల్లో అక్షరాస్యతపై పెరుగుతున్న చైతన్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ , డీపీవో స్వాతి , ఆర్‌పీఎస్ బృందం ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా పెద్దలలో అక్షరాస్యత, జీవితాంత విద్యపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన అడుగు పడింది. కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులను అధికారులు అభినందిస్తూ, ఉల్లాస్ కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు తమ కట్టుబాటును తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా పెద్దలలో అక్షరాస్యతను పెంపొందించడం మాత్రమే కాకుండా, ముఖ్యంగా అమ్మలలో అక్షరజ్ఞానం పెంచడం ద్వారా కుటుంబం మొత్తానికి విద్యా వెలుగు చేర్చడమే



లక్ష్యం. 'అమ్మకు అక్షరమాల' వంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దారి తీస్తాయి అని తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోదీ ఆలోచనలు ప్రతి ఇంటికీ చేరాలి



**-- కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలి : సూరెడ్డి వినయ్ రెడ్డి**

మైలర్ దేవ్ పల్లి మర్చి 29 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో ఆదివారం బొమ్మరాజు నరసింహ నివాసంలో 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి దేశ అభివృద్ధి, యువత పాత్ర, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్, మహిళా సాధికారత, స్టార్ట్-అప్స్ ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదికే రాజు, బల్లా శ్రీనివాస్ యాదవ్, ఆదికే మహేందర్, గుదూరి అంజి, దీకొండ వేణు, వల్లూరి నిఖిల్, వల్లూరి బాబూజీ, కొండాల, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదోళ్ల సొంతింటి కల నెరవేరింది

**1 వార్డ్ కౌన్సిలర్ కోసం రాకేష్ రెడ్డి**

చౌటుప్పల్ మార్చి 29 వార్తా వేదిక సూర్య.



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదవాడికి సొంతింటి కల నెరవేరిందని చౌటుప్పల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ కోసం రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న ఒకటో వార్డు లో ఇంద్రమ్మ ఇల్లు పూర్తిచేసుకుని సుర్వి భావన పులి రాజు గౌడ్ దంపతులు పిలుపుమేరకు ఒకటో వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డిలి మరియ చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ (గృహప్రవేశం) ఇంద్రమ్మ ఇల్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం సుక్క నరసింహ సుర్వి మహేష్ గౌడ్ బొంగు గణేష్ గౌడ్ సుక్క నరసింహ సుర్వి జగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటికల నెరవేరుతుంది

**14వ వార్డ్ కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్**

చౌటుప్పల్ మార్చి 29 వార్తా వేదిక సూర్య.





కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సొంత ఇంటి కల నెరవేరుతుందని 14వ వార్డు కౌన్సిలర్ బుడుగు జోతి రమేష్ గౌడ్ అన్నారు ఆదివారం 14 వ వార్డు ఇందిరమ్మ ఇళ్లు ఎనపంగ రమ్య ముగ్గు కార్యక్రమం లో ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ పాల్గొని శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని ఆమె అన్నారు గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆమె అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఇదే నిదర్శనం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సందగళ్ల సతీష్ గౌడ్ వార్డు ఆఫీసర్ కిరణ్ బిల్ కలెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు

సంచిక: 303 వార్త వేదిక సూర్య యాదాద్రి భువనగిరి సోమవారం, మార్చి 30, 2026

# రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి




### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత

రామన్నపేట: మార్చ్ 29(వార్తా వేదిక సూర్య)

జిల్లాలో ప్రవేటు విద్యాసంస్థల విచ్చల విడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని ,అనుమతులేని పాఠశాలలకు గుర్తింపు రద్దు చేయాలని , రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత అన్నారు.ఆదివారం రామన్నపేట మండలంలోని ఎస్ఎఫ్ఐ మండల కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత హాజరై, మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల ప్రైవేట్ విద్యాసంస్థలు వస్తున్నాయి విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున సందర్భంగా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజుల దోపిడీ ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తా ఉన్నారు, విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజుల వసూలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుల పరిస్థితి ఉన్నది, జిల్లాలో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడంతో ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యాసంస్థల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉన్నది జిల్లాలో ఎలాంటి అనుమతి లేకుండా వస్తున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ విద్యా సంస్థలకు జిల్లా విద్యాశాఖ అధికారి కొమ్ముకాస్తున్న పరిస్థితి ఉన్నది జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని దాంతోపాటు రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడంతో ఇష్టానుసారుగా సారంగా ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజులు తీసుకుంటున్న పరిస్థితుల ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోని మేము అధికారంలో వస్తే ఫీజుల నియంత్ర చట్టం తీసుకొస్తామని పెద్ద ఆర్భాటంగా చెప్పిన ప్రభుత్వం ఆచరణ చూపడం లేదు, ప్రభుత్వ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా గాని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురాని పరిస్థితి ఉన్నది ఒకవైపు ప్రజాప్రతినిధులే ఎలాంటి పర్మిషన్ లేని పాఠశాలలను ప్రారంభిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన పాలక ప్రభుత్వాలు ప్రైవేటు విద్యాసంస్థలను ఎలా ప్రారంభిస్తారని ఎస్ఎఫ్ఐ గా ప్రశ్నిస్తున్నాం ఈ అసెంబ్లీ సమావేశంలో రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలకు తీర్మానం చేయాలని, ఫీజుల కోసం పిల్లలను తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా, అదేవిధంగా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 9500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని హాస్టల్ విద్యార్థులకు ఆరు నెలల నుండి మేస్ చార్జీలు విడుదల చేయడం లేదు దాంతోపాటు జిల్లాలో ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, రామన్నపేట మండల కేంద్రంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా పల్లవి మోడల్ స్కూల్ అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది పల్లవి మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నా.... ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల ఉదయ్, ధరావత్ జగన్ నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గట్టుప్పల.మార్చి 29.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎం.డి పాషా టిడిపి జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982 మార్చి 29 టిడిపి పార్టీ తెలుగుజాతి పేదల ఆత్మగౌరవం కోసం, ఎన్టీఆర్ టీడీపీ పార్టీ ఆవిర్భవించడని ఆయన కొనియాడారు. టీడీపీ పార్టీ స్థాపించి తక్కువ సమయంలో నే అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అని అన్నారు.సినీ ఇండస్ట్రీలో ప్రజలలో చేరుగాని ముద్ర వేసిన ఘనత ఎన్టీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య ,కార్యదర్శి ఎం.డి పాషా,పెదగని రాములు,చింతకాయల రాజు,సూరేపల్లి నర్సింహ,తదితరులు పాల్గొన్నారు

## ముత్తిరెడ్డిగూడెంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సమావేశం



### నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా గ్రామ ఉపసర్పంచ్ మంచాల వెంకన్న

మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు మరియు దళిత,బహుజన సంఘాల నాయకులు కీలక అడుగు వేశారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో విగ్రహ ఏర్పాటు కోసం ఒక నూతన నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన జరిగిన ఈ సమావేశానికి యువకులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.విగ్రహ ఏర్పాటు పనులను పర్యవేక్షించేందుకు, నిధుల సేకరణ మరియు ఇతర అనుమతుల కోసం ఒక పటిష్టమైన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఈ కమిటీకి అధ్యక్షుడిగా గ్రామ ఉప సర్పంచ్ మంచాల వెంకన్న,ఉపాధ్యక్షులుగా దేవరాజు పోచయ్య, గంధమల్ల పాండు, కడమంచి బాల నర్సింహ్మల, ప్రధాన కార్యదర్శులుగా పన్నీరు భరత్, మంచాల మత్స్యగిరి,కార్యదర్శులుగా ఆడెపు మహేందర్, ఆడెపు నరేష్, దేవరాజు మహేందర్ బాధ్యతలు చేపట్టగా,

కోశాధికారిగా మంచాల సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులుగా గంధమల్ల ఉప్పలయ్య, ఆడెపు ఉపేందర్, మంచాల సుదర్శన్, దేవరాజు సిద్దిరాములు, ఆడెపు శ్రీకాంత్, ఆడెపు స్వామి, చిట్టిగల్ల మహేందర్, కళ్లెం సుధాకర్, మంచాల సన్నీ కుమార్ ,గౌరవ సలహాదారులుగా ఆడెపు శ్రీనివాస్, గుజ్జుక మల్లేష్, గంధమల్ల నర్సింహ్మ, ఆడెపు సోములు, గుర్రాల నాగరాజు లు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో త్వరలోనే అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన ఆశయాలను గ్రామ ప్రజల్లో విస్తరింపజేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అతి త్వరలోనే గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి, భావి తరాలకు ఆయన ఆశయాలను చాటిచెప్పాలని కమిటీ సభ్యులు తీర్మానించారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మంచాల వెంకన్న మాట్లాడుతూ "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తూ ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 7,624 కేసుల పరిష్కారం

### ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

మార్చ్ 29 నల్గొండ టౌన్ /వార్త వేదిక సూర్య/

ఈ నెల 28-03-2026 న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందిని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా మొత్తం 7,624 కేసులు విజయవంతంగా పరిష్కరించబడినవి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

DD కేసులు : 4,182
E-Petty కేసులు :2,512
IPC కేసులు : 886
SLL కేసులు : 44

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ,జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు, ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు.

అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో కూడా ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

నల్గొండ టౌన్ మార్చ్ 29 /వార్త వేదిక సూర్య/



ఈ రోజు పెద్ద అంబర్ పేట వీూ క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోళ్ళ వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లా మాజీ చీవీఐజ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్ మార్చి 29 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ 44వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . చౌటుప్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ పతాకావిష్కరణ జరిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు పిక్చర్ అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ కోఆర్డినేటర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 19 83 మార్చి 29 న నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పార్టీని స్థాపించినారు. 9 నెలలోనే పార్టీని విజయ దంకా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ రికార్డు సాధించిన మన నందమూరి తారక రామారావు కే దక్కిందన్నారు. టిడిపి ప్రభుత్వం ద్వారా బడుగు బలహీన వర్గాలకు మహిళలకు రాజకీయ ప్రవేశం చేసినటువంటి తెలుగుదేశం పార్టీ

ఒక ప్రాంతీయ పార్టీ అయినా తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన

ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడులకు దక్కిందన్నారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో టిడిపి పార్టీ ప్రధమ భూమిక పోషిస్తుంది అని మీ అందరి కూడా తెలుసు తెలుగుదేశం పార్టీ నీతికి నిజాయితీకి మారుపేరు ఎంతోమంది మామూలు వ్యక్తులను జాతీయస్థాయి రాష్ట్రస్థాయి పదవులలో కూర్చున్న పెట్టినటువంటి పార్టీ కావున తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎస్టీ ఎస్సీ మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నటువంటిది

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల ప్రచార కార్యదర్శి పాశం రఘుపతి టిఎన్టిసి అధ్యక్షులు బొంగు బాదుషా మున్సిపల్ ఉపాధ్యక్షులు తలుపునూరి శీను గౌడ్ గోష్క పాండు చెరుకు అశోక్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శంకరయ్య సింగిరెడ్డి సురేందర్ రెడ్డి నూనె వెంకటేశం కందగట్ల హరికృష్ణ సంజీవ సీతయ్య సిగుళ్ల ఐలయ్య గుర్రం యాదగిరి నరసింహ అంతటి కిష్టయ్య బుడుగు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సంచిక: 303 వార్త వేదిక సూర్య యాదాద్రి భువనగిరి సోమవారం, మార్చి 30, 2026

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

-ఆరు గ్యారంటీల ద్వారా ఇచ్చిన హామీలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపులు లేవు

-తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా మోసం చేసింది

-స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..

-నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది.


-ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.

-ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు.

-నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి.

-పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మార్చి 29 ( వార్త వేదిక సూర్య):-

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో హామీలు ఇచ్చి గడిచిన రెండున్నర సంవత్సరాలుగా 6 గ్యారంటీ అమలుపరచకుండా తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దేవరకొండ పట్టణానికి చెందిన 20మంది బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని ఆయన అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు.

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని అన్నారు.మేము అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్ని అమలు చేస్తాం అని ఎన్నికల్లో ప్రతి వేదికలో చెప్పారు అని ఆయన గుర్తు చేశారు.ప్రజలను నమ్మించడానికి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనాడు గ్యారంటీ కార్డులను పంచి ప్రజలను మభ్యపెట్టింది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 28 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు అని ఆయన అన్నారు పథకాల అమలు తక్కువ ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది అని ఆయన అన్నారు.ఆరు గ్యారంటీల్లో భాగంగా

ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు,వృద్దులకు, బీడీ పెన్షన్ వాళ్లకు అధికారం లోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు. ఈ బడ్జెట్ లో పెన్షన్ ల పెంపు ఊసే లేదని అన్నారు.దివ్యంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్ అమలకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు అని,రైతు భరోసా 15,000, కౌలు రైతులకు 15 వేలు, రుణమాఫీ కానీ వారికీ 2,00,000 రుణమాఫీ ఈ బడ్జెట్ లో ప్రస్థావించలేదు అని ఆయన తెలిపారు.ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరం కు 12,000 చొప్పున ఇస్తామని ఆరు గ్యారఆంటీల్లో చెప్పి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదు అని,విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి

విద్యార్థులకు స్కూటి లు, ఫీ రియంబర్స్మెంట్ లను విస్మరించింది

ఇప్పటి వరకు పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం మాట బడ్జెట్ లో పొందుపరిచలేదు అనిఈ విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి బడ్జెట్ లో నిదులు కేటాయించకుండా ప్రజలను నమ్మించి మోసం చేసింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా 20 వేల కోట్లకు మించకుండా కేటాయించడాన్ని ప్రశ్నించారు.సంక్రాంతికి రావాల్సిన డబ్బులు ఉగాది దాటినా రాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు.పార్టీలో చేరిన వారిలో సంధ్య,అనిత, అనిల్,రమేష్,రాజు,శివ,వినయ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విరమోని అంజి గౌడ్,పొట్ట మధు, కేతావత్ రుప్లా నాయక్, పొట్ట మురళి, పులిజాల జానీ,బొడ్డుపల్లి కృష్ణ, జమీర్ బాబా, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు



## అత్యాధునిక సౌకర్యాలతో కార్ సర్వీసెస్ ప్రారంభించుకోవడం చాలా అభినందనీయం

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ టౌన్ మార్చి 29 /వార్త వేదిక సూర్య/





జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో కార్ సర్వీసెస్ ప్రారంభించుకోవడం చాలా అభినందనీయం అని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ కరెంట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రోమెన్ ఆటో డీటెయిలింగ్ స్టూడియో ను కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు,13 డివిజన్ కార్పొరేటర్ గుమ్మల జానకి మోహన్ రెడ్డి,34 వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల శ్రీధర్ రెడ్డి, 33 వ డివిజన్ కార్పొరేటర్ రేగట్టే అండాలు లింగస్వామి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నిర్వాహకులు మమ్మనూరు మనోజ్ తో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడు ఆమె మాట్లాడుతూ నల్గొండ పట్టణం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతుందని అదే దిశగా పట్టణంలో వ్యాపారరంగాలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.యువత ఉపాధి మార్గాలు ఎంచుకొని వ్యాపార రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. పట్టణంలో ఉన్న కారు వినియోగదారులకు ఈ స్టూడియో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వాహనదారులకు సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకొచ్చిన యువతను ప్రోత్సహించాలని సూచించారు.నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో వస్తున్న అన్ని ప్రముఖ కంపెనీల కార్లకు ఇక్కడ నిపుణులైన మెకానిక్ల ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన సర్వీసింగ్ చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి పి ఏ మధుసూదన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి,దోనాల నాగార్జున్ రెడ్డి,ఎరగని అంజయ్య తదితరులు ఉన్నారు.అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు సాలవులతో ఘనంగా సన్మానించారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

### సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి

దేవరకొండ మార్చి 29 ( వార్త వేదిక సూర్య):-



యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో పాటు టెక్నికల్ రంగాలలో స్వయం శక్తితో ఎదగాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు కొండమల్లేపల్లి పట్టణంలోని విష్ణు షాపింగ్ మాల్ లో గల ఆర్ఆర్ ప్రైవేట్ థియేటర్ ని పీఏ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువకులు తాను కష్టపడుతూ నలుగురికి ఉపాధి కల్పిస్తూ అన్ని రంగాలలో ఎదగాలని అన్నారు. అనంతరం నూతనంగా షాప్ ప్రారంభించిన రాంబాబు రంజితులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి పీఏపల్లి మాజీ ఎంపీపీ తేరాసత్యం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ కొండమల్లేపల్లి పాలకవర్గ సభ్యులు ఉపసర్పంచ్ వెంకటయ్య బక్కులయ్య,కరుణాకర్, స్వప్న శీను,మాజీ సర్పంచ్ ముత్తయ్య మాజీ ఎంపీటీసీ రామయ్య సహదేవుడు లక్ష్మయ్య,తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# దేవరకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

### తెలుగుదేశం పార్టీని పూర్వ వైభవం తీసుకొస్తాం దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య పిలుపు



దేవరకొండ మార్చి 29 ( వార్త వేదిక సూర్య ):-

తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం దేవరకొండ పట్టణంలో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న స్థాపించి కేవలం 9 నెలల లోనే అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని ఆయన అన్నారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన తర్వాత పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు పరచి అదేవిధంగా రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాలు రైతులకు విద్యుత్తు 50 రూపాయలకే అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ గారి ఘనతేనని ఆయన అన్నారు ప్రతి పేదవానికి కూడు గూడు గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని ఆరోజు ఎన్టీఆర్ చెప్పారు అదేవిధంగా తాలూకాలను రద్దుచేసి మండలాలను వ్యవస్థను ఏర్పాటు చేసి




ప్రజల దగ్గరకు పాలను తీసుకువచ్చినారు తెలుగుదేశం పార్టీ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహాయుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆయన చూపించిన మార్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వాటిని ముందు తీసుకు వెళుతున్నారు అటువంటి పార్టీలు మేము ఉండడం మాకు ఎంతో గర్వకారణం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం తెలుగు వారు ఎక్కడున్నా ముందు వరసలో ఉండాలని కోరుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి , చందంపేట మండల అధ్యక్షుడు బ్రహ్మ చారి,దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను,గుడిపల్లి మండల అధ్యక్షుడు ఏలేటి నరసింహ,నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బోడ దనయ్య, గార్లపాటి కృష్ణ ,చింతపల్లి మాజీ సర్పంచి కొమ్ము యాదయ్య జర్పుల జగన్ ,సత్యం ,రామాచారి ,శ్రీను యాదవ్, టి ఎన్ ఎస్ ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఖాసీంపేట బేతెస్థ లో ఘనంగా మట్టల ఆదివారం పండుగ

### క్రైస్తవ్యం మతం కాదు ఒక మార్గం బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్ ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హిమ్ మోసెస్

నల్లగొండ బ్యూరో, మార్చి 29 (వార్తా వేదిక సూర్య )

సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ - ప్రార్ధన మందిరం లో బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఘనంగా మట్టల పండుగను బేతెస్థ ఖాసీంపేట, కాల్వపల్లి చర్చిలలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్బంగా మాట్లాడుతూ క్రైస్తవులు భక్తి, శ్రద్ధలతో జరుపుకునే అత్యంత ప్రముఖమైన పండుగలో మట్టల ఆదివారం ఒకటి అనీ దీనిని పామ్ సండే అని కూడా అంటారనీ, శ్రమలకాలం (లెంట్ డేస్) లో దీనిని జరుపుకుంటారనీ అన్నారు.ఈత, ఖజ్జుర, తాటి ఆకులను విజయం, శాంతి, నిత్యజీవం కు సంకేతంగా భావిస్తారనీ యేసును రాజుగా కాకుండా ఆధ్యాత్మిక రక్షకుడిగా క్రైస్తవులు స్వీకరించిన రోజునే పామ్ సండే అంటారని తమ పాపాలను రక్షించడానికి యేసు క్రీస్తూ భూలోకమునకు వచ్చి చనిపోయి మళ్ళీ తిరిగి లేచారనేది గుర్తు చేసుకుంటూ పామ్ సండేననీ సెలబ్రేట్ చేసుకుంటారనీ చర్చ్ను ఈత మట్టలతో డెకరేట్ చేస్తారనీ, వీటిని పట్టుకుని ఊరేగిస్తూ యేసు క్రీస్తూ ప్రవచనాలు చెప్తూ పాటలు పాడతారనీ మట్టల ఆదివారంహోశానేది ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారం, యేసుక్రీస్తు యెరూషలేములోకి విజయవంతంగా ప్రవేశించిన జ్ఞాపకార్థం క్రైస్తవులు జరుపుకునే పవిత్ర దినం ప్రజలు యేసును రాజుగా ఆహ్వానించిన సంఘటనకు ఇది ప్రతీక అనీ ఇది పరిశుద్ధ వారానికి ప్రారంభం మరియు లెంట్ కాలంలో ఆరవ ఆదివారం మట్టల ఆదివారం యేసు క్రీస్తూ గాడిద మీద యెరూషలేములోకి ప్రవేశించినప్పుడు, ప్రజలు తమ దుస్తులను, తాటి కొమ్మలను దారిలో పరిచి "హోసన్నా" అని నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరుపుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హిమ్ మోసెస్,పాస్టర్ కొమ్ము హోసన్నా,కాల్వపల్లి సర్పంచ్ సంద్రపంగు వెంకన్న, బుడిగే నాగరాజు, పిల్లి నాగేశ్వర రావు, ఆదిమాళ్ళ బాబు,మామిడి యాకోబు, వల్లెపు సురేష్, కళింగరెడ్డి,మీసాల తీతు,ఉపేందర్, కుంచం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలి





నాంపల్లి మార్చి29(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం డిండి ఎత్తిపోతల పథకం ప్రభుత్వం సత్వరమే పూర్తి చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో ఏ ఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి దేవరకొండ మునుగోడు నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలని, పాలమూరు, రంగారెడ్డి, ప్రాజెక్టుకు 440 ఢిండి ఇచ్చే కెనాల్ 436.7, దీనివల్ల 11 ఫీట్లు డిఫరెన్స్ వస్తుంది దీనివల్ల డిండి ప్రాజెక్టుకు నీరు తక్కువ వచ్చే అవకాశం ఉన్నాయి, కాబట్టి వ్యత్యాసం లేకుండా ప్రాజెక్టు పనులను సమాంతరంగా కెనాల్ తీసి రైతులకు సాగునీరు అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు గాని, ఆసరా పెన్షన్లు, అర్హులైన పేదలకు అందించాలి.లిఅనంతరంలిఎమ్మెల్సీ ఆధ్వర్యంలో మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయతీ రాయి కుంట తండా ప్రజలు, మెగావత్ బీముడు,

గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వడ్త్యా బాలాజీ,మెగావత్ సందీప్,మెగావత్ పవణ్,మెగావత్ బీమా,కొర్ర మున్నా సిపిఐ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, సిపిఐ మండల కార్యదర్శి సుదన బోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, ఊరి పాక వెంకటయ్య, దండిగా వెంకటయ్య, నాయకులు గిరి స్వామి, బుషిపాక యాదయ్య, ఉప సర్పంచ్, అగ్గిరాజు, దామెర రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# రూఫ్‌సింగ్‌తండా ఘటనలో సర్పంచ్, కుమారుడు చికిత్స పొందుతూ మృతి

**ఆస్తి కోసం కన్న తండ్రి, పినతల్లి కుటుంబంపై**

**పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో ఆస్పత్రిలో**

**చికిత్స పొందుతూ తల్లీకొడుకులు మృతి చెందారు.**

**రూఫ్‌సింగ్‌తండా ఘటనలో సర్పంచ్,**

**కుమారుడు చికిత్స పొందుతూ మృతి**

పరిగి, మార్చి 29 ((వార్త వేదిక సూర్య):

ఆస్తి కోసం కన్న తండ్రి, పినతల్లి కుటుంబంపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తల్లీకొడుకులు మృతి చెందారు. ఈనెల 24న వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూఫ్‌సింగ్‌తండా సర్పంచ్ రమణిబాయి కుటుంబంపై సవతి కుమారుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడు అనార్‌సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ రమణిబాయి, ఆమె కుమారుడు వెంకటేశ్ ఆదివారం మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. రమణిబాయి భర్త హన్మంత్ పరిస్థితి కూడా విషమంగానే ఉందని వైద్యులు చెబుతున్నారు.

# పొంగులేటిని కాపాడేందుకే సీబీసీఐడీ విచారణ

**నా తమ్ముడు, బావమరిదిపై విచారణకు సహకరిస్తాం: హరీశ్‌రావు**

హైదరాబాద్, మార్చి 29 (వార్త వేదిక సూర్య)



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాపాడేందుకే సీబీసీఐడీ విచారణ వేశారని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైందన్నారు. ఈ అంశంలో ప్రభుత్వ ఆత్మరక్షణలో పడగా సీఎం ఎదురుదాడి చేస్తున్నారని హరీశ్ ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిని కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తున్నారనే, ఆయన్ను బెదిరిస్తున్నారన్నారు. అసెంబ్లీలో నోటితో చెప్పలేని భాష మాట్లాడిన రేవంత్‌ని ఎథిక్స్ కమిటీకి ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. మైనింగ్‌లో అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలన్నారు. ఇక, తన తమ్ముడు, బావమరిదిపై విచారణ జరుపతామని ప్రభుత్వం చెబుతోందని ఆ విచారణకు తాము సిద్ధమని హరీశ్ వెల్లడించారు. అయితే, సీఎం తమ్ముడు చేసిన టీడీఆర్ కుంభకోణంతో పాటు తన తమ్ముడుపై హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అలాగే సిట్టింగ్ జడ్జి విచారణకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన 19కుంభకోణాలపై విచారణ కోరుతూ స్పీకర్ లేఖ ఇచ్చామని, ఆ అంశాలపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హరీశ్ డిమాండ్ చేశారు. పొంగులేటిపై హౌస్ కమిటీ వ్టస ధైర్యం సర్కారుకు లేదన్నారు. కాగా, సభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దుర్మార్గపు చర్య అని ఎమ్మెల్యే తలసాని అన్నారు.

# ఘనంగా ప్రజానాట్యమండలి 12వ జిల్లా మహాసభలు



ఖమ్మం, (వార్త వేదిక సూర్య)



ఖమ్మం ఈరోజు ఖమ్మం ఎన్ఎస్పి క్యాంప్ మంచి కంటి ఫంక్షన్ హాల్ నందు ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా 12వ మహాసభ ఘనంగా జరిగింది జిల్లా వ్యాప్తంగా 270 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగా మహాసభ ప్రారంభ సూచకంగా ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షులు కొండ్రు జానకిరామయ్య కొండ్రు జానకిరామయ్య ప్రజానాట్యమండలి పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం గత మహాసభ నుండి ఈ మహా సభ వరకు అమరులైన అమర కళాకారుల చిత్రపటాలకు పూలు సమర్పించి పాటలతో నీరాజనా అర్పించారు అనంతరం ప్రజానాట్యమండలి మహాసభ సంతాప తీర్మానాన్ని నందిగామ కృష్ణ ప్రవేశపెట్టగా అధ్యక్ష వర్గంగా ఏఎస్ కుమార్ నామ లక్ష్మీనారాయణ మోటమర్రి జగన్మోహన్రావులు వ్యవహరించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అతిథులుగా హాజరైన ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకం ఆంజనేయులు, ప్రజానాట్యమనుల్ని పూర్వ అధ్యక్షులు దేవేంద్రలు మాట్లాడుతూ తెలుగు ప్రజల వెలుగు పతాక ప్రజానాట్య మండలి అని ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ తెలుగు నాట ప్రజానాట్యమండలి తన కర్తవ్యాన్ని నిరంతరం కొనసాగిస్తుందని భవిష్యత్తులో కొనసాగిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో జానపద వృత్తి కలల్ని వారి జీవనంగా మలుచుకున్న కళాకారులు వేల సంఖ్యలో ఉన్నారని ఇటువంటి జానపద వృత్తి పేద కళాకారులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వ పథకాల ప్రచారంలో కూడా ఈ జానపద వృత్తి కళాకారులను ఉపయోగించుకోవాలని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని వృద్ధులుగా కళారంగానికి జీవితం అర్పించినటువంటి వృద్ధ కళాకారులకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్లు 4వేల రూపాయలతో కళాకారులకు అందించాలని అదేవిధంగా ప్రజానాట్యమండలి కళాకారులు జానపద వృత్తి కళాకారులు వివిధ ప్రజా సంస్కృతిక ప్రయోజనాల కోసం కళా ప్రదర్శనల కోసం వారి ప్రయాణాలలో కళాకారులకు రాయితీతో కూడిన చార్జీలు ఇవ్వాలని దారిద్రరేఖ కొద్దిగా ఉన్న పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు

లేని పక్షంలో జానపద వృత్తి కళాకారులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం కళాకారుల సమస్యలతో కూడిన డిమాండ్లతో ఖమ్మం మంచి కంటి ఫంక్షన్ హాల్ నుండి పాత బస్టాండ్ మీదగా భక్త రామదాసు కలక్షత్రం వరకు కళాకారులు కళా ప్రదర్శనలతో ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు నందిగామ కృష్ణ మారుతి కొండలరావు నోముల పుల్లయ్య నరేందర్ చరణ్ సత్యం ఉపేందర్ లక్ష్మణ చారి,గోపాలరావు చింత శ్రీను నందిగామ నాగరాజు వెంకటేష్ సుమతి వెంకటలక్ష్మి సువార్త పుణ్యావతి వీరబాబు కోటి గాది వెంకటేశ్వర్లు నవీన్ పుష్పమ్మ శైలు ఉప్పమ్మ కుమారి బీమ్ల టిడిపి రామయ్య తదితర నాయకులు డప్పు కోలాటం భజన పౌరాణిక బృందాలు ఈ మహాసభలో ప్రదర్శనలో పాల్గొన్నారు

# త్వరలో మరో 2,929 పోస్టుల భర్తీ

**బోధనాస్పత్రుల్లో ఎంఆర్ఐ సేవలు: మంత్రి దామోదర**

హైదరాబాద్, మార్చి 29 (వార్త వేదిక సూర్య)



ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లపై పనిభారాన్ని తగ్గించేలా వైద్య సేవలు, పరిపాలనాపరమైన బాధ్యతలను విభజిస్తామని మంత్రి దామోదర తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 9,572 పోస్టులను భర్తీ చేశామని, ప్రస్తుతం మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. త్వరలో వైద్య శాఖలో మరో 2,929 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నామని తెలిపారు. బడ్జెట్ పద్దులపై ఆయన మాట్లాడారు. పైసా ఖర్చు లేకుండా ప్రతి పౌరుడికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ ఆరోగ్య సూచికలు దేశ సగటుతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయని వివరించారు. ఆరోగ్యశ్రీ కింద రెండేళ్లలో సుమారు 9.5 లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. రాష్ట్రంలో మరో 79 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది చివరికల్లా టిమ్స్‌లు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రాబోయే రోజుల్లో సెకండరీ స్థాయి ఆస్పత్రుల్లో 5 పీజీ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, దీంతో జిల్లాల్లో స్పెషలిస్ట్ వైద్యుల లభ్యత పెరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది చివరికల్లా టిమ్స్‌లు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బోధనాస్పత్రుల్లో ఈ ఏడాది మరో 11 సీటీ స్కాన్ యంత్రాలు, 8 హాస్పిటళ్లలో ఎంఆర్ఐ సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. నగరాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించడానికి 145 పాలీక్లినిక్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో 7 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# సభలో కౌశిక్ దుమారం

**కడియం శ్రీహరిని తుపాకీతో కాల్చేస్తానన్నట్లుగా హావభావాలు!**

**మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం**

**ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్**

**నిరసనల మధ్యే 5 బిల్లులకు అసెంబ్లీ ఆమోదం**



హైదరాబాద్, మార్చి 29 (వార్త వేదిక సూర్య)

శాసనసభలో ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై తీవ్ర దుమారం రేగింది. సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల ఆయన ప్రవర్తించిన తీరును మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుబట్టారు. బీఆర్ఎస్ సభ్యు లు స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో కడియం శ్రీహరి మాట్లాడుతుండగా.. కౌశిక్‌రెడ్డి ఆయనను తుపాకీతో కాల్చేస్తానన్నట్లుగా హావభావాలు ప్రదర్శించారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. కడియంను చంపేస్తానన్నట్లుగా కౌశిక్‌రెడ్డి ప్రవర్తన ఉందన్నారు.

దళిత నేత పట్ల కౌశిక్‌రెడ్డి దురహంకారంగా ప్రవర్తించారని, ఆయన నుంచి దళిత సభ్యులకు సభలో రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి వ్యక్తి శాసనసభలో ఉండడానికి అర్హుడు కాదని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయడంతోపాటు సభ నుంచి సస్పెండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తన మార్చుకోవాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ హెచ్చరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పాడి కౌశిక్‌రెడ్డి హావభావాలు ఏకే 47తో కడియంను కాల్చివేస్తానన్నట్లుగా ఉన్నాయన్నారు. సీనియర్ దళిత నేత పట్ల ఇంత దురహంకారం ఏంటని ప్రశ్నించారు. దీనిపై కేటీఆర్, హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలన్నారు. దళిత నాయకులపై గూండాగిరి చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. దళిత నాయకుల పేర్లు చెబితేనే వినడానికి బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా లేరని, దళిత బిడ్డ కడియం శ్రీహరి పట్ల కౌశిక్‌రెడ్డి వ్యవహరించిన తీరు అభ్యంతరకరమని అన్నారు. బీఆర్ఎస్ ఫ్యూడల్ మనస్తత్వానికి ఇది అద్దం పడుతోందన్నారు. దళితులు, గిరిజనులకు శాసనసభలో కూడా రక్షణ లేదా? అని ప్రశ్నించారు.

**కత్తుల కోలాటం ఆడతాం..**

బీఆర్ఎస్ పాలనలో పోటీపడి దోచుకున్న రాష్ట్రంలో హరీశ్‌రావు వద్దే పైసలు ఎక్కువగా ఉన్నాయని మందుల సామేలు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా హరీశ్‌రావు మాట వింటారని, కేటీఆర్‌కు వెన్నుపోటు తప్పదని అన్నారు. 'కడియం పట్ల కౌశిక్‌రెడ్డి తీరు సరిగా లేదు. ఇలాగే ఉంటే కత్తుల కోలాటం ఆడతాం బిడ్డా!' అని హెచ్చరించారు. కాగా, దళిత సభ్యులను అవహేళన చేస్తున్నారని, కేసీఆర్ నేర్పిన సంస్కారం ఇదేనా? అని వెడ్మ బొజ్జు ప్రశ్నించారు. కడియం పట్ల బీఆర్ఎస్ నేతల వాఖ్యలు బాధాకరమని, మేడిపల్లి సత్యం అన్నారు. కౌశిక్‌రెడ్డికి, బీఆర్‌ఎస్‌కు దళితులను అవమానించడం అలవాటుగా మారిందని కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కౌశిక్‌రెడ్డి అసెంబ్లీ నక్సలైట్‌గా మారారని, ఆయనను బర్తరఫ్ చేయాలని చిక్కుడు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. పెద్దలకు ఇచ్చే మర్యాద ఇదేనా? అని యశస్విని రెడ్డి ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి దళితులంటే చిన్న చూపు ఉందని మట్టా రాగమయి అన్నారు. వేముల వీరేశం మాట్లాడుతూ.. దళిత నేతలను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందన్నారు. హత్య చేస్తామని, హావభావాలు చూపిన వ్యక్తిని సభ నుంచి శాశ్వతంగా పంపేలా సభ్యత్వాన్ని రద్దు చేయాలని అన్నారు.

**నిరసనల మధ్య బిల్లులకు ఆమోదం..**

ఆదివారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన వెంటనే.. బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. హౌస్ కమిటీ వేయాలని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. వారి నిరసనల మధ్యనే.. తొలుత ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే ఎ.గోవిందనాయక్ మృతికి సభ రెండు నిమిషాల పాటు సంతాపం తెలిపింది. అనంతరం ఐదు బిల్లులను ప్రవేశపెట్టారు. తెలంగాణ వ్యాట్ సవరణ బిల్లు-2026ను, హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్ ప్రివెన్షన్ బిల్లును, ది తెలంగాణ ప్లాట్‌ఫాం బేస్డ్ గిగ్ వర్కర్స్ రిజిస్ట్రేషన్ సొసైటీ, సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ బిల్లును, పంచాయతీరాజ్ మూడో సవరణ బిల్లును, తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంట్‌బిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరంటల్ సపోర్టు బిల్లు-2026ను ప్రవేశ పెట్టారు. అన్ని బిల్లులనూ బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనల మధ్యనే ఆమోదించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అత్యున్నత విచారణ సంస్థ అయిన సీబీసీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశించిన తరువాత కూడా హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూముల అనధికారిక విక్రయాలు, వక్ఫ్ ఆస్తుల మీద, హౌసింగ్ సహకార సంఘం మీద మూడు హౌస్ కమిటీలు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్.. ఆ నివేదికలను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎవరు తప్పుచేసినా ఈ ప్రభుత్వం ఉపేక్షించదని, 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అవకతకవలన్నీ విచారణలో వెలుగులోకి వస్తాయని అన్నారు.

**బీఆర్ఎస్ సభ్యులకు స్పీకర్ హెచ్చరిక..**

పదే పదే సభకు అడ్డుపడుతున్న బీఆర్ఎస్ సభ్యులను స్పీకర్ ప్రసాద్‌కుమార్ హెచ్చరించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సభా సంప్రదాయాలను పాటించాలని సూటిగా వార్నింగ్ ఇచ్చారు. కాగా, సభ సజావుగా జరిగేందుకు బీఆర్ఎస్ నేతలు అడుగుతున్న హౌస్ కమిటీ వేయాలని, లేదా వారు కోరుతున్న అంశంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ అన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. సీబీసీఐడీ విచారణకు ముఖ్యమంత్రి ఆదేశించాక.. అంతకంటే పెద్ద సంస్థ ఉందా? అని ప్రశ్నించారు. వయోవృద్ధుల బిల్లుపై పాయల్ శంకర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల బాధల పట్ల ఈ సమాజం మానవతా ధృకృథంతో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, హౌస్ కమిటీ వేసినంత మాత్రాన.. బీఆర్ఎస్ విజయం సాధించినట్లు కాదని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. అలాగని.. ప్రభుత్వం తలొగ్గినట్లు కాదన్నారు. సభను నడవనివ్వకుండా బీఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటం సరికాదన్నారు. కాగా, అక్రమాలపై విచారణ జరిపిస్తామన్న ప్రభుత్వ నిర్ణయం నచ్చకపోతే న్యాయస్థానానికి వెళ్లాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచించారు. గతంలో బయ్యారం విషయంలో తాను హౌస్ కమిటీ అడిగినా సాధ్యం కాలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభకు అడ్డుపడుతున్నందున వారిని సస్పెండ్ చేయాలని స్పీకర్‌ను కోరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. బాలానగర్ భూదందా పైనా సీఎం హౌస్ కమిటీ వేయాలని కోరారు. బీఆర్ఎస్ సభ్యుల బాడీ లాంగ్వేజ్ సరిగా లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో చాలా భూదందాలు జరిగాయని, వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. తన సొంత భూమిని కేటీఆర్ ఓ కంపెనీకి అప్పగించారని, నాడు ఏమీ మాట్లాడలేని నిస్సహాయతలో ఉన్నామని తెలిపారు.

**గత పదేళ్లు భూ దోపిడీ జరిగింది..**

గత పదేళ్ల పాలనలో రాష్ట్రంలో అనేక రకాల భూకబ్జాలు, భూదోపిడీ జరిగాయని కడియం శ్రీహరి అన్నారు. ధరణిని అడ్డుపెట్టుకుని అధికారంలో ఉన్నవారు అడ్డగోలుగా వందల ఎకరాలు కబ్జా చేశారని చెప్పారు. బాలానగర్ భూ దందాపై హౌస్ కమిటీకి స్పీకర్ అనుమతించాలని కోరారు. బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చి.. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాగా, బీజేపీ మాటకు విలువ ఉండాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎనిమిది నెలల క్రితం కాళేశ్వరం విచారణను సీబీకి అప్పగిస్తే ఇప్పటివరకు చర్యలు లేవన్నారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు అల్లరి చేయడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. గతంలో మూడు హౌస్ కమిటీలు వేశారని, వాటిని అడ్డుపెట్టుకుని ఇతర పార్టీల నాయకులను బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని ఆరోపించారు. వారు అడిగిన పనులు చేయలేదని.. రెవెన్యూ మంత్రిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం విచారణ నివేదికను సీబీఐకి పంపితే 8 నెలలుగా బీజేపీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి నాటకాలాడుతున్నాయని మండిపడ్డారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించి మూడు, నాలుగు లక్షల బిల్లుపై ఇంత రాద్ధాంతం చేస్తున్న బీఆర్ఎస్ ఆలోచన సరిగా లేదన్నారు. ఏది చేసినా తామే పెత్తనం చేయాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్**

అసెంబ్లీ సమావేశాలకు అడ్డుపడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ సస్పెన్షన్ విధించారు. మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలంటూ శాసనసభలో ఆందోళనకు దిగిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ హెచ్చరించినా పట్టించుకోకుండా, సభను కొనసాగించకుండా అడ్డుపడుతున్నారని వారిపై చర్యలకు శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. ఈ మేరకు సభ్యుల ఆంగీకారంతో బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలన్న తీర్మానాన్ని స్పీకర్ ఆమోదించారు. కాగా, ప్రభుత్వంలో ఉన్న వ్యక్తుల అవినీతిని ప్రశ్నిస్తే తమను సస్పెండ్ చేస్తారా? అని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీ మైనింగ్ అక్రమాలను, అవినీతిపై ఆయన్ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసిందన్నారు. విచారణకు హౌస్ కమిటీ వేయాలని కోరితే.. కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

# కమర్షియల్ సిలిండర్లనే ఉపయోగించాలి

**మోత్కూరు, మార్చి 29 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ , మండల పరిధిలోని హోటల్స్, డాబాలు, బార్లు చికెన్ సెంటర్లు (అన్ని వర్గాలు) నడిపించే వ్యాపారులు కమర్షియల్ సిలిండర్లను వాడకుండా డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్నారని భారత్ గ్యాస్ సివిల్ సప్లై గోదాం ఇంచార్జి, డిప్యూటీ తహశీల్దార్ చిప్పలపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద ఒంటరి మహిళలు, వృద్ధుల పేరిట ఉన్న గ్యాస్ బుక్కులు తీసుకొని డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపారం చేస్తున్నట్లుగా ఇటీవల ఎన్ ఫోర్స్ మెంట్ దాడుల ద్వారా తెలిసిందన్నారు. డొమెస్టిక్ సిలిండర్ల కొరకు బుక్ చేస్తున్న ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దకే వారం రోజుల్లో సిలిండర్లను డెలివరీ చేయడం జరుగుతుందని చెప్పారు. మోత్కూరు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఏలాంటి గ్యాస్ కొరత లేదని అపోహాలు, వదంతులకు లోన్ కావద్దని వినియోదారులను కోరారు.

# ఘనంగా మహేశ్వరం వారి రిసెప్షన్ వేడుకలు

▸▸ హాజరైన సుద్దాల గ్రామ పుర ప్రముఖులు



**మహేశ్వరం, మార్చి 29 (వార్త వేదిక సూర్య) :** జీడికల్‌లోని గామీస ఫంక్షన్ హాల్లో మహేశ్వరం కవిత వెంకటేష్ కుమార్తె నవ్య, పవన్ వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుక ఆనందోత్సాహాలతో, ఆత్మీయుల సందడి మధ్య ఎంతో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి సుద్దాల సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్ ఉప సర్పంచ్ కాసం నాగేష్, మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్ సుద్దాల గ్రామ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల బి ఆర్ ఎస్ గ్రామాశాఖ అధ్యక్షుడు కొండపల్లి మొగులాలు,మోహన్ రెడ్డి, కుమార్, బిక్షం, రాజు, మధు, దశరథ, పరశురాములు, సురేష్, మంజుల, లలిత, అనిత తదితరులు పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేదికను అందంగా అలంకరించగా, ఆహ్లాదకర వాతావరణంలో అతిథులు సంతోషంగా గడిపారు. నవ్య పవన్ జంటకు అందరూ హృదయపూర్వకంగా ఆశీస్సులు అందించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని కోరుకుంటు శుభాకాంక్షలు తెలిపారు.

# మోత్కూరులో ఘనంగా మట్టల వేడుకలు



**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మట్టల వేడుకలను ఆదివారం మోత్కూరు పాస్టర్ బాకీ పరంజ్యోతి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ త్యాగం ప్రజల జీవితాల ఆచరణలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి సభ్యులు చెడిపల్లి రామ నరసయ్య, యాదగిరి, రవి, కూరెళ్ళ శ్యాముల్, విజయ్ మెంట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి వ్యవస్థాపక దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (వార్త వేదిక సూర్య) :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జెండాను ఆవిష్కరించారు . అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మీసాల నరసింహ, పట్టణ అధ్యక్షుడు కుక్కలి మహేష్ , పార్లమెంట్ మాజీ ఇన్చార్జి భారత ఆంజనేయులు , సీనియర్ నాయకులు భారత భూషణ్, బైరు లక్ష్మయ్య , గంజీ కృష్ణ , ఆకుల సత్యం,, వేముల వాసుదేవ్, చిలువేరు గోవర్ధన్ , తదితరులు పాల్గొన్నారు.

# నూతన ధర్మకర్తల మండలికి ఘన సన్మానం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 ( వార్తా వేదిక సూర్య )** పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అభినవ యూత్ ఆధ్వర్యంన భక్తాంజనేయ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి కి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ బల్ల దుర్వాసులు , అభినవ యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షుడు సకినాల నాగయ్య, ప్రధాన కార్యదర్శి జోగు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి వనం ఉభయాకర్, కోశాధికారి అంబటి భాను చందర్, ధర్మకర్తలు కొంక వీరేశం, విడం చక్రపాణి ,బైరు లక్ష్మయ్య, సామల కైలాసం, గర్దాసు ఉ ప్పలయ్య ,ఎరవ విగ్నేష్, చిటిమల లక్ష్మీనారాయణ, గంజీ చంద్రకళ , ఆడెపు ఎల్లమ్మ, అభినవ యూత్ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీ గత వైభవం కొరకు కార్యకర్తలు కృషి చేయాలి

**మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం**

**కోరుట్ల. మార్చ్ 29:(వార్త వేదిక సూర్య )**
కోరుట్ల నియోజకవర్గంలో గత వైభవం కొరకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపుని చ్చారు. కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారి ఆశయాలను ప్రతి కార్యకర్త కృషి చేయా లని అలాగే మన అధినేత పేదల ఆశాజ్యోతి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలంగాణలో పార్టీ పునర్జీవం పోసుకోవాలని ఆశిస్తూ, పార్టీ స్థాపించి 43 సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రవీ ణ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం హయాంలో తెలంగాణకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత మన తెలుగుదేశం పార్టీది అని తెలుపుతూ, అలాగే హైదరాబాద్ ని అంతర్జాతీయంగా ఎంతో కృషి చేసిన ఘనత మన పార్టీదే అని, హైదరా బాదులో బిజినెస్ స్కూల్స్, సాఫ్ట్వేర్ పరంగా హైదరాబాద్ని ప్రపంచ పటంలో పేరు తెప్పించిన ఘనత మన తెలుగుదేశం పార్టీది అని, ఎన్నో లక్షల ఐటీ ఉద్యోగాలకు కారణం మన తెలుగుదేశం పార్టీ అని, మహిళా జన్మభూమి ఏర్పాటు చేసి మహిళలకు రిజర్వేషన్స్ కల్పించిన ఘనత మన బాబు గారిదని, ముఖ్యంగా దళిత మహిళను స్పీకర్ అవకాశం కల్పించి అలాగే కేంద్రంలో దళిత స్పీకర్ బాలయోగి గారికి ఈ అవకాశం కల్పించిన ఘనత మన బాబు గారిదని ప్రవీణ్ కుమార్ తెలిపినారు. మళ్లీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కొరకు కృషి చేయాలని ప్రవీణ్ కుమార్ కార్యకర్తలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రఫీ, కోరుట్ల మండల అధ్యక్షులు మారుతి, ప్రధాన కార్యదర్శి కటకం మహదేవ్, మల్లాపూర్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి సాగర్, మెట్పల్లి మండల అధ్యక్షులు రమేష్ గౌడ్ కార్యదర్శి రాజ్, తదితరులు పాల్గొన్నారు.





# ఇంజ నర్సయ్య ఫౌండేషన్ సాయం

▸▸ మరణించినా ముగ్గురు 3 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఇంజ నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్

**యాదాద్రి భువనగిరి /వార్తా వేదిక సూర్య:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలోని వట్టిపల్లి రాములమ్మ గుండేటి సుభద్ర , బిల్ల లావణ్య మరణించారు వీరివి నిరుపేద కుటుంబాలు కావడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్ వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయాలు అందజేశారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నుండి వచ్చే బియ్యాన్ని కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు వారి కుటుంబ పరిస్థితులు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కి వివరిస్తామని ఆర్థికంగా అండగా ఉంటామని జిల్లా కార్యదర్శి వివరించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాలకవర్గం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మశాలి సంఘం, కురుమ సంఘం, రజక సంఘం, గౌరవ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు





# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**యాదగిరిగుట్ట మార్చి 29 ( వార్త వేదిక సూర్య ) :** తెలుగుదేశం పార్టీ 44వ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాలనర్సయ్య కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్ర సృష్టించినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రూపాయి కిలో బియ్యం తీసుకువచ్చారని గుర్తు చేశారు.

ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల అభివృద్ధి కోసం తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం నిరంతరము శ్రమించే గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు శివరాత్రి కిష్టయ్య ,దుర్గపతి కృష్ణ ,సీసా రాజకుమార్ గౌడ్, శివరాత్రి యాదగిరి నాగరాజు, రాళ్ల బండి రాజు చారి తదితరులు పాల్గొన్నారు.



# ఊరూరా ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**- గుల్లపల్లి వెంకటేష్ గౌడ్**
**- ఏప్రిల్ 2న విప్లవ వీరుడికి నివాళులు మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుల పిలుపు**





**యాదాద్రి భువనగిరి మార్చి 29 ( వార్త వేదిక సూర్య ) :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఏప్రిల్ 2వ తేదీన జిల్లావ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ వీరోచిత చరిత్రను, ఆయన చేసిన పోరాటాలను నేటి తరానికి చాటిచెప్పాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. మొఘల్ సామ్రాజ్య క్రూర పాలనకు, జమీందార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన మహానుభావుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. 1650లో ఖిలాషాపూర్ గ్రామంలో సామాన్య గౌడ కుటుంబంలో జన్మించిన ఆయన, అణగారిన వర్గాలను ఏకం చేసి మొఘల్ సైన్యాన్ని గడగడలాడించారని గుర్తు చేశారు. దళితులు, వెనుకబడిన వర్గాలతో సైన్యాన్ని ఏర్పాటు చేసి, గెరిల్లా యుద్ధం ద్వారా మొఘలులకు ప్రధాన శత్రువుగా మారారు. ఖిలాషాపూర్, తాడికొండ, భువనగిరి వంటి చోట్ల కోటలు నిర్మించి సార్వభౌమాధికారాన్ని చాటారు. 1708లో వరంగల్ కోటను ఆక్రమించి విజయ పతాకం ఎగురవేశారు. ఆలయాల ధ్వంసాన్ని అడ్డుకుంటూ, మహిళల గౌరవాన్ని కాపాడుతూ 'అపర శివాజీ'గా, 'హిందూ ధర్మ పరిరక్షకుడు'గా ప్రజల హృదయాల్లో నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం పాపన్న గౌడ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఏప్రిల్ 2న ప్రతి గ్రామంలో గౌడ కుల బాంధవులు, బహుజనులు ఐక్యంగా పాల్గొని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని వెంకటేష్ గౌడ్ కోరారు. ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన బాటలో నడవడమే పాపన్న గౌడ్ కు మనం ఇచ్చే నిజమైన గౌరవమని ఆయన అన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 303 సోమవారం, మార్చి 30, 2026

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

▶▶ మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్



**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య ):** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని దాచారం గ్రామానికి చెందిన, బారాస మండల నాయకుడు అండెం రాజిరెడ్డి, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హరిహర వే బ్రిడ్జ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిప్పలపల్లి మహేందర్ నాథ్, కొనతం యాకూబ్ రెడ్డి, బారాస మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ , రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మర్రి అనిల్ కుమార్ మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

▶▶ సిపిఎం డిమాండ్



**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య ) :** రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించే దాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభిం చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంట చేతికివచ్చి, వరికోతలు ప్రారంభమై నప్పటికీ ప్రభుత్వం కొను గోలు కేంద్రాలు ప్రారంభిం చడంలో ఆలస్యం ఏమి టని ప్రశ్నించారు. కేంద్రాలు కాలయాపన చేస్తుండటంతో, ప్రైవేటు వ్యాపారులు వే బిడ్జిలను ఏర్పాటు చేసుకొని కారుచౌకగా దాన్యాన్ని కొనుగోలు చేసెందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు దళారి చేతిలో దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు దాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకో వాలని కోరారు. దీనికి తోడు నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే కంపేనీలు, డీలర్లపై పీడీయాక్ట్ నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మన్ కీ బాత్ వీక్షించిన భాజపా నాయకులు



**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య ):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నెలవారీగా నిర్వహిస్తున్న మన్ కి బాత్ 132 వ, ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన భాజపా నాయకులు 23 వ బూత్ లో వీక్షించారు. మాన్ కీ బాత్ లో నరేంద్ర మోడీ మాట్లాడుతూ పశ్చిమాసియ మారు తున్న పరిస్థితులు పెరు గుతున్న అనుశ్చితి పట్ల ప్రధాని ఆందోళన వ్యక్తం చేసినట్లు మండల భాజపా అధ్యక్షుడు గుదే మధు-సూదన్ యాదవ్ తెలిపారు. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ సంక్షేమ ఏర్పడే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరించారని అన్నారు. పెట్రోల్ డీజిల్ పై పుకార్లు వదంతులను దేశ ప్రజలు నమ్మవద్దని ప్రభుత్వం అందించే సమాచారం మాత్రమే అనుసరించాలని కోరినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా సామాన్యులు సాధించిన విజయాలు వినూత్న ఆవిష్కరణల గురించి ప్రధాని ప్రస్తావించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల నాయకులు బరిగెల పుల్లయ్య, గూదే సునీత , హేమలత, బరిగెల శేఖర్, గుదే ఆరాధ్య, భవిత్, బరిగేల ఇంద్ర, క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరించాలి

▶▶ నియోజకవర్గ సాధన పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొనాలి

▶▶ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



**రామన్నపేట,మార్చి 29 (వార్త వేదిక సూర్య ):** రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని, గత కాలం నుండి వెనకబడిన రామన్నపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాత నియోజకవర్గంగా వెలిసిలిన రామన్నపేట నేడు మండల కేంద్రంగా పరిమితమై అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గ పునర్ విభజనలో రామన్నపేట ను నియోజకవర్గంగా పునరుద్ధరించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. నియోజకవర్గానికి అవసరమగు కార్యాలయాలు నైసర్గిక స్వరూపం రామన్నపేటకు ఉన్నదని అన్నారు. నియోజకవర్గ సాధన కోసం రాజకీయాలకి అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంగా గొంతేస్తాలని, ప్రకటించేదాకా పోరాటాన్ని ఆపవద్దని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నియోజకవర్గ సాధన కోసం ముందుండి అన్ని రాజకీయ పార్టీల ను కలుపుకొని పోరాడుతామని ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో మాదిరిగా రామన్నపేట ప్రజలను మళ్లీ మోసగిస్తే సహించరని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజ య్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు నాగాటి ఉపేందర్, వేముల సైదులు, ఆవనిగంటి నగేష్, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, మార్చి 29 (వార్త వేదిక సూర్య ):** తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రామన్నపేట మండల తెలుగుదేశం పార్టీ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక శుభ ముహూర్తంలో స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.... రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఈ పార్టీపై ప్రజల్లో అపారమైన గౌరవం నెలకొని ఉందని, ఎంతో మంది నాయకులు ఈ పార్టీ ద్వారా ఎదిగారని అన్నారు..., కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ప్రపంచ స్థాయి విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఆ దిశగా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయడం ద్వారా స్వర్ణయుగాన్ని తిరిగి తీసుకురావాలని ఆకాంక్షించారు.... ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్ తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, నాయకులు గాదజానీ, గంజి వీరయ్య, కొంపెల్లి వీరేశం, నరసింహ, మోటే రాజు, గొప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు





## బాలుడిపై వీధి కుక్కల దాడి ఘటనపై హెచ్ఆర్సీలో కేసు

▶▶ 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ న్యాయవాది వినోద్ హిందుస్తానీ ఫిర్యాదు



**యాదాద్రి భువనగిరి మార్చి 29 (వార్త వేధిక సూర్య):** భువనగిరిలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి చూపు కోల్పోయిన బాలుడికి 50 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని కోరుతూ హై కోర్టు న్యాయవాది వినోద్ హిందూస్థానీ రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హెచ్ఆర్సీ శనివారం నాడు కేసు నమోదు చేసింది. ఈ సందర్భంగా న్యాయవాది వినోద్ హిందూస్థానీ మాట్లాడుతూ.. పసివాడు శాశ్వతంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారని, మునిసిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని మండిపడ్డారు. విధి నిర్వహణలో విఫలమైన భువనగిరి మున్సిపల్ అధికారులపై తక్షణమే శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నారికి అవసరమైన అత్యుత్తమ వైద్యాన్ని పూర్తి ఉచితంగా ప్రభుత్వ ఖర్చుతోనే అందించాలని హెచ్ఆర్సీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## ఐఐటి-జేఈఈ/నీట్/ఎంసెట్, పరీక్షల అవగాహన కోసం ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్



**చౌటుప్పల్ ,మార్చి 29 (వార్త వేదిక సూర్య ):** హైదరాబాద్లో హాస్టళ్ళలో ఉంటూ, గ్రామాల నుంచి హైదరాబాద్ కి, వెళ్ళి వస్తూ, నానా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని, రత్నం ఫౌండేషన్, ముందు చూపుతో మునుగోడు నియోజకవర్గ విద్యార్థులకు, చౌటుప్పల్ కేంద్రంగా వివిధ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఐఐటి-జేఈఈ/నీట్/ఎంసెట్, పరీక్షలకు, 45 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించింది. ప్రతిరోజు ఈ శిక్షణ తరగతులు, వివిధ అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తున్నారు.కోచింగ్ కు, వచ్చిన వారికి ఉచిత మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని ఫౌండేషన్ వారు తెలియజేశారు.రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్ ఏప్రిల్ 26, 2026, సమయం ఉదయం: 11: 00గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుంది.రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఏప్రిల్ 10, 2026

ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్:

మొదటి బహుమతి- 10,016/-

రెండవ బహుమతి- 5,016/-

వివరాలకు: రత్నం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఊదరి మల్లేష్, 9000163356, 9133016336 సంప్రదించండి.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**